www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 218 | మంగళవారం 9, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం






## సీఎం రేవంత్ కాన్వాయ్‌లో.. ఒక్కసారిగా పేలిన కారు టైర్!

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళ్తుండగా మార్గమధ్యలో సీఎం కాన్వాయ్‌లోని ఓ కారు టైర్ ఒక్కసారిగా పేలిపోయింది. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. డ్రైవర్ అప్రమత్తతతో పెనుప్రమాదం తప్పినట్లయ్యింది. మరోవైపు.. సీఎం భద్రతా సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. వెంటనే ఆ టైరును రిపేరు చేయ డానికి స్థానికంగా ఉన్న మెకానిక్‌ను సిబ్బంది పిలిపించారు. ఈ ఘటన జరిగాక ఈ ఒక్క కారు తప్ప మిగిలిన వాహనాలతో రేవంత్ కొడంగల్‌కు చేరుకున్నారు. కొద్దిసేపటి క్రితమే కొడంగల్ పట్టణం లోని తన నివాసానికి ముఖ్యమంత్రి చేరుకున్నారు. స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి రేవంత్‌కు ఘన స్వాగతం పలికారు.

## నా గుండె చప్పుడు
# కొడంగలే

- నన్ను కిందపడేయాలని చూస్తున్నారు
- కొడంగల్‌కు ఎవరూ చేయని అభివృద్ధి చేశా
- 4 వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టును తీసుకొచ్చా
- కొడంగల్ ను అభివృద్ధి చేయనీయొద్దని డీకే అరుణ కుట్ర
- అసలు కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి?
- ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా?
- రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా?
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా?
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- మండలాల వారీగా కాంగ్రెస్ నేతలతో సీఎం సమీక్ష
- భారీ మెజార్టీయే లక్ష్యంగా దిశానిర్ధేశం



కొడంగల్‌లో తనని కింద పడేయాలని కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని.. 75 ఏళ్లలో కొడంగల్‌కు ఎవరూ చేయని అభివృద్ధి చేశా నన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొడంగల్ పర్యటనలో ఉన్న ఆయన సోమవారం సాయంత్రం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కొడంగల్‌కు తాను మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్, వెటర్నరీ కాలేజ్ తీసుకొచ్చానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కరువు ప్రాంతంగా ఉన్న కొడంగల్ ప్రాంతాన్ని 4 వేల కోట్ల రూపాయలతో నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును తీసుకొచ్చానని తెలిపారు.

వార్త 5లో

## పాఠకులు, ప్రచురణ కర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులకు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



ఎం. దాస్
ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు, కూరపాటి రమేష్ ల ఆధ్వర్యంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక జేఏసీ నాయకులు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ను సోమవారం కలిసి వారి నివాసంలో చర్చలు జరిపారు.

వివరాలు 2లో..

భవిష్యత్ బాగుండాలంటే కాంగ్రెస్‌ను ఆదరించాలని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... పెండింగ్ పనులను అన్నీ పూర్తి చేస్తామన్నారు. జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగంలో ఉంచుతామని తెలిపారు.



వివరాలు 2లో..

## మా గెస్ట్‌హౌజ్‌లో ఎలాంటి తనిఖీలు లేవు

ఫోన్ ట్యాపింగ్‌పై ఎమ్మెల్సీ నవీన్ కుమార్



## పొద్దుతిరుగుడు పంటకు మద్దతు
# ధర కల్పించాలి

- పూర్తి స్థాయిలో పంట కొనుగోలు చేయాలి
- సిఎం రేవంత్‌కు ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ

పొద్దుతిరుగుడు పంటకు మద్దతు ధర కల్పించి, ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కనీస మద్దతు ధర అయిన రూ.6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలన్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిన మేరకే కొనుగోలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం తరుపున కొనుగోలు చేయాల్సిన వాటా గురించి మౌనంగా ఉండడం రైతులను అవమానించడమే అవుతుందని చెప్పారు.

వివరాలు 2లో..




## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్

### మధ్యంతర బెయిల్ తిరస్కరించిన కోర్టు

ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను రౌస్ అవెన్యూ తిరస్కరించింది. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్ ను కొట్టేసింది.



## మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట రామిరెడ్డిపై కేసు నమోదు

వార్త 2లో



## కాళేశ్వరం పేరుతో దోచుకున్నారు

- రైతులను రెచ్చగొట్టే పనిలో బిఆర్ఎస్
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో బిఆర్ఎస్ దొంగ ఏడ్పులు ఏడ్వాల్సిన అవసరం లేదన్నారు. కరువుకు తామే కారణమంటూ చెప్పడం సిగ్గు చేటన్నారు. సోమవారం వైరా నియోజకవర్గ కేంద్రంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. కేసీఆర్ నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నదని.. ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్‌గా దిగువ ప్రాంతాలకు వదిలారన్నారు. ఇప్పుడు బీ ఆర్ ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతులను రెచ్చగొ ట్టేందుకు సానుభూతి పొందేందుకు కేసీఆర్ నటిస్తున్నారని.. రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. సాగర్ జలాలతో ఈ ప్రాంత చెరువు లు, కుంటలను నింపి త్రాగునీటి ఇబ్బందులను తొల గిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవ త్సరాల పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా దెబ్బ తిన్న దన్నారు. బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు దోచు కున్నారని ఆరోపించారు. నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారని.. ఇది ఎప్పటికీ జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేదల పక్షపాతి అని వెల్లడించారు.



## కెసిఆర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

13 నుంచి జిల్లాల్లో బస్సుయాత్ర చేవెళ్ల నుంచి ప్రచారం ప్రారంభం

వార్త 2లో

## రాష్ట్రంలో ఆర్‌బీ టాక్స్ నడుస్తోంది

### బీజేపీపక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డి

రాష్ట్రంలో ఆర్‌బీ టాక్స్ నడుస్తోందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై బీజేపీ శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఘాటు వ్యాఖ్యలుచేశారు. ఆర్ . అంటే రాహుల్ , రేవంత్ రెడ్డి టాక్స్ . అంటే భట్టి విక్రమార్క టాక్స్ అంటూ ఆయన కామెంట్స్ చేశారు.



వార్త 2లో

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్

## మధ్యంతర బెయిల్ తిరస్కరించిన కోర్టు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను రౌస్ అవెన్యూ తిరస్కరించింది. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్ ను కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా, బెయిల్ పిటిషన్ కొట్టేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది. సీబీఐ స్పెషల్ కోర్ట్ జడ్జి కావేరి భవేజా కవితకు బెయిల్ నిరాకరిస్తూ తీర్పును వెలువరించారు. ఏప్రిల్ 4న కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం.. మహిళగా, ఎమ్మెల్సీగా ఉన్నందున.. ముఖ్యంగా తన చిన్న కుమారుడుకి 11వ తరగతి పరీక్షలు ఉన్నందున ఏప్రిల్ 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఈ మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. అయితే కవిత చిన్నకొడుకు ఒంటరిగా ఏం లేడు. 22 ఏళ్ల సోదరుడు, ఇతర కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నాడు. కవితను ఆమె ముగ్గురు సిస్టర్స్ ములాఖత్ అయ్యారు. అబ్బాయి చూసుకోవాడానికి కుటుంబ సభ్యులు ఉన్నారు. పరీక్షలు ఉన్నాయని మధ్యంతర బెయిల్ అడుగుతున్నారు, కానీ పరీక్షల్లో కొన్ని ఇప్పటికే అయిపోయాయి. కవిత కుమారుడికి ఎగ్జామ్ యాం÷-జగ్జైటీ ఉందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదు అని ఈడీ తరపు న్యాయవాది తెలిపారు. కవితకు వ్యతిరేకంగా ఆధారాలు ఉన్నాయి. లిక్కర్ కేసు ఎ÷-లాన్ చేసింది కవిత. కవిత మొబైల్ ఫోన్లను మార్చారు. ఆధారాలు ధ్వంసం చేశారు. ఫోన్లలో సమాచారాన్ని డిలీట్ చేశారు. 9 ఫోన్లలో డేటా డిలీట్ చేశారు. మొత్తం 10 ఫోన్లను ఫోరెన్సిక్ లాబ్‌కు పంపాం. 9 ఫోన్లను ఫార్మాట్ చేశారు. లిక్కర్ కేసులో కవిత పాత్రపై దర్యాప్తు కొనసాగు తుంది. కవిత బ్యాంకు ఖాతాలు, ఐటీఆర్ వివరాలు,కుటుంబ వ్యాపార వివరాలు ఇవ్వలేదు. ఫోరెన్సిక్ లాబ్ డేటా ప్రకారం 4 ఫోన్లు ఫార్మాట్ చేయబడ్డాయి. ఈ కేసులో వందల కొద్దీ డిజిటల్ పరికరాల్లో డేటా డిలీట్ చేయబడింది. కేసు దర్యాప్తు కీలక దశలో ఉంది.. ఈ సమయంలో కవితకు బెయిల్ ఇవ్వడం కేసు దర్యాప్తుకు ఆటంకం కలుగుతుంది. లిక్కర్ వ్యాపారంలో కవిత వాటా 33 శాతం. మాగుంట రాఘవరెడ్డి వాటా 33 శాతం. దినేష్ అరోరా అప్రూవర్ మారాకా అన్ని విషయాలు చెప్పాడు. వంద కోట్ల రూపాయలు కవిత ఆలోచన మేరకే ఆమ్ ఆద్మీ పార్టీకి ముడుపుల రూపంలో ఇచ్చారు. బుచ్చిబాబు ఫోన్ నుంచి డేటా రికవరీ చేశాము. ఆ డేటా ఆధారంగా కవితను విచారించాము. అరుణ్ పిళ్ళైతో కవితను విచారించాము. అప్రూవల్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారు' అని న్యాయవాది జోయబ్ హోస్సేన్ వెల్లడించారు. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను జడ్జికి సమర్పించారు. అలాగే కవితకు బెయిల్ ఇవ్వాలన్న వాదనను తిరస్కరించాలని కోర్టును ఈడీ తరపు న్యాయవాది జోయబ్ హోస్సేన్ కోరారు. ఈడీ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం కవితకు బెయిల్‌ను నిరాకరించింది.

# కెసిఆర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

## 13 నుంచి జిల్లాల్లో బస్సుయాత్ర

## చేవెళ్ల నుంచి ప్రచారం ప్రారంభం

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13 నుంచి ఆయన ప్రజల్లోకి రానున్నారు. ఆ రోజు చేవెళ్ల బహిరంగ సభలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. బహిరంగ సభల కంటే బస్సు యాత్రల వైపే గులాబీ బాస్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రతి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి బస్సు యాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ పాల్గొన నున్నట్లు సమాచారం. చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచే బస్సు యాత్ర ప్రారంభించనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ నెల 13న కేసీఆర్ చేవెళ్లలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎండిన పంటలను పరిశీలించాలని కేసీఆర్ ఇటీవల పొలంబాట పట్టారు. అందులో భాగంగా ఈ నెల 5న కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. పలు నియోజకవర్గాల్లో ఎండిన పంటలు పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. రైతులు ధైర్యంగా ఉండాలని.. బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పలువురు రైతులు ఆయనకు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గులాబీ బాస్ దృష్టికి తెచ్చారు. మంచినీళ్లకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కొందరు చెప్పారు. దీనిపై స్పందించిన కేసీఆర్.. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు జనగామసూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో కేసీఆర్ పర్యటించారు. తెలంగాణలో అన్నదాతలు మళ్లీ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుందని అనుకోలేదని.. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అంతా ఆలోచించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. పంటలు పరిశీలించిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'కాంగ్రెస్ 100 రోజుల పాలనలో 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న తెలంగాణకు స్వల్ప కాలంలోనే ఈ దుస్థితి ఎందుకు రావాలి.?. సాగునీళ్లు ఇస్తారని నమ్మి రైతులు పంటలు వేసుకున్నారని.. ముందే చెబితే వేసుకునే వాళ్లం కాదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఇంత కష్టకాలం వస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు.' అని కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో ఆర్‌బీ ట్యాక్స్ నడుస్తోంది

## బీజేపీపక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో ఆర్‌బీ టాక్స్ నడుస్తోందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై బీజేపీ శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఘాటు వ్యాఖ్యలుచేశారు. ఆర్ . అంటే రాహుల్ , రేవంత్ రెడ్డి టాక్స్ . అంటే భట్టి విక్రమార్క టాక్స్ అంటూ ఆయన కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఒకరికి ఒకరు మాట్లాడుకునే ఆర్‌బీ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని అన్నారు. టోల్ గేట్‌లో వసూలు చేసినట్లుగా.. కాంట్రాక్టర్ల నుంచి ట్యాక్స్ వసూలు చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి రాగానే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ నుంచి తప్పించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని, రైతుబంధు కూడా ఇవ్వకపోవడం అన్యాయమని మహేశ్వరరెడ్డి అన్నారు.13 వారాల్లో వారానికి వెయ్యి కోట్ల చొప్పున..13 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారన్నారు. మరో రూ. 4 వేల కోట్ల బాండ్ల ద్వారా అప్పులు తెచ్చారన్నారు. అడ్డగోలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పులు చేస్తుందని మహేశ్వరరెడ్డి విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధుకు కేటాయించిన రూ.7 వేల కోట్లు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డైవర్ట్ చేశారు. ఆ డబ్బు ఏమైంది? ఎక్కడికి వెళ్లిందో సమాధానం చెప్పాలని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. గతంలో రేవంత్ రెడ్డి ఎకరాకు 20 వేలు ఇవ్వాలని అడిగారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రుణాలపై బ్యాంకులు రైతులకు నోటీసులు ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చింది. కేంద్రంలోనూ అలాగే అధికారంలోకి రావాలని కలలు కంటున్నదని తెలిపారు. అబద్దాలతో ఎక్కువ రోజులు పాలన సాగించలేరని స్పష్టం చేశారు.

# పొద్దుతిరుగుడు పంటకు మద్దతు ధర కల్పించాలి

## పూర్తిస్థాయిలో పంట కొనుగోలు చేయాలి

## సిఎం రేవంత్‌కు ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పొద్దుతిరుగుడు పంటకు మద్దతు ధర కల్పించి, ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కనీస మద్దతు ధర అయిన రూ.6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలన్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిన మేరకే కొనుగోలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం తరుపున కొనుగోలు చేయాల్సిన వాటా గురించి మౌనంగా ఉండడం రైతులను అవమానించడమే అవుతుందని చెప్పారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మెదక్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలతో పాటు వివిధ ప్రాంతాల్లోని 20,829 ఎకరాల్లో ఈసారి రైతులు పొద్దు తిరుగుడు పువ్వు పంట పండించారు. ఈ పంటకు మార్కెట్లో కనీస మద్దతు ధర లభించడం లేదని నేను ఈ ఏడాది ఫిబ్రవరి 22న ప్రభుత్వానికి లేఖ రాశాను. దానికి స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు మద్దతు ధర అయిన రూ.6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పువ్వు పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. దాని ప్రకారమే మార్కెట్లలో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. అయితే రైతుల నుంచి వచ్చిన మొత్తం దిగుబడిని కొనుగోలు చేయకుండా, కేవలం కేంద్ర ప్రభుత్వం తన వాటాగా సేకరించాలనుకున్న మేరకే కొనుగోలు చేశారు. మిగతా పంటను ప్రస్తుతం కొనుగోలు చేయడం లేదు. దీంతో 75 శాతం పంటను రైతులు చాలా తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోవాల్సి వస్తున్నది. రాష్ట్రంలో 1,65,800 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు పంట దిగుబడి వస్తుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం తన నిధులతో కేవలం 37,300 క్వింటాళ్లు మాత్రమే కొనడానికి అంగీకరించింది. మార్కెట్లలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో, వారు నిర్దేశిరచుకున్న లక్ష్యం ప్రకారం మాత్రమే సేకరణ జరిపారు. మొత్తం పంటలో కేవలం 25 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మిగతా 75 శాతం పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్నాళ్లు రైతులు పండించిన చివరి గింజ వరకు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు తెరిచి, పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేసిన విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఈ సారి కూడా రైతులు పండించిన చివరి గింజ వరకు కనీస మద్దతు ధర అయిన రూ.6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిన మేరకే కొనుగోలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం తరుపున కొనుగోలు చేయాల్సిన వాటా గురించి మౌనంగా ఉండడం రైతులను అవమానిండమే అవుతుందని మీ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వం ముందుకు వచ్చి కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు కేవలం నాలుగైదు వేలకే తమ పంట అమ్ముకుని నష్టపోవాల్సి వస్తున్నది. మీరే స్వయంగా జోక్యం చేసుకుని పొద్దు తిరుగుడు పువ్వు పంటను మొత్తం కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసి, రైతులు ఆదుకోవాలని కోరుతున్నాను.' అని లేఖలో పేర్కొన్నారు.

# మా గెస్ట్‌హౌజ్‌లో ఎలాంటి తనిఖీలు లేవు

## ఫోన్ ట్యాపింగ్‌పై ఎమ్మెల్సీ నవీన్ కుమార్

**హైదరాబాద్,**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తన గురించి గత కొన్ని రోజులుగా మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న, చేస్తున్న ప్రచారం అవాస్తవం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ స్పష్టం చేశారు. తనకు ఫోన్ ట్యాపింగ్‌తో ఎలాంటి సంబంధం లేదు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. తన గెస్ట్ హౌస్‌లో ఎలాంటి తనిఖీలు జరగలేదు. సోషల్ మీడియాలో వస్తున్నది తప్పు. తన గెస్ట్ హౌస్‌లో, ఇంట్లో ఎలాంటి పోలీసు తనిఖీలు జరగలేదు. కుట్రపూరితంగా తనపై దుష్ప్రచారాలు చేస్తున్నారు. ఇలాంటి ప్రచారం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. తప్పుడు కథనాలు రాసినవారిపై లీగల్‌గా కోర్టులో కేసు వేస్తాం. పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తామని నవీన్ కుమార్ తెలిపారు.

# జెన్‌కో ప్రాజెక్ట్ తెచ్చితీరుతాం

## ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి :**

పెద్దపల్లిలో గడ్డం వంశీని గెలిపిస్తే జెన్ కో పవర్ ప్లాంట్ తీసుకొస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదన్నారు. అత్యధిక సీట్లను గెలవ్ బోతున్నామని అన్నారు. గోదావరి ఖనిలో పెద్దపల్లి ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడిన ఆయన.. ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే తాము ఎన్నికల్లో పోటీ చెయ్యబోమంటూ ఛాలెంజ్ చేశారు. కాళేశ్వరం కట్టినా కరీంనగర్ ప్రజలకు చుక్కా నీరు రాలేదన్నారు. ఎన్నికల్లో గట్టిగా పనిచేసిన కార్యకర్తలకు మంచి పదవులిస్తామని శ్రీధర్ బాబు చెప్పారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలని గడ్డం వంశీ రాజకీయాల్లోకి వచ్చారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజాసమస్యలే తన సమస్యలుగా వంశీ ముందుకెళ్తున్నారు. అలాంటి వ్యక్తిని పార్లమెంట్ కు పంపించాల్సిన అవసరం ఉంది. కొత్త తరానికి మంచి చేయాలనే వంశీ జనంలోకి వచ్చారు.. ఈ ఎలక్షన్ కేవలం వంశీది కాదు..ప్రతీ కార్యకర్తది. గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలి. కాకా వెంకటస్వామి ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారు. అన్నీ ఆలోచించే వంశీకి హైకమాండ్ టికెట్ ఇచ్చింది. ఉపాధి కోసం వంశీ ఓ ప్రణాళికతో ముందుకెళ్తారని శ్రీధర్ బాబు తెలిపారు. రామగుండలంలో వంశీకి 70 వేల మెజారిటీ రావాలన్నారు. రామగుండానికి ఐటీ హబ్, పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రాజ్ ఠాకూర్ ఓ మోడల్ ఎమ్మెల్యే.. ప్రజా సమస్యలను రోజు సీఎం దృష్టికి తీసుకెళ్తారని చెప్పారు. సింగరేణిలో మరో 7 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తామని తెలిపారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులే లేరని కేసీఆర్ చెప్పారు.. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కాంగ్రెస్ దృష్టిపెట్టిందన్నారు. ఓడిన బీఆర్ఎస్ కు ఓపిక ఉండాలి.. ప్రభుత్వానికి కనీసం సమయం ఇవ్వకుండా విమర్శలు చేస్తున్నారు. కేసీఆర్ ఇష్టానుసారంగా దూషిస్తున్నారు. తరుగు పేరుతో నష్టం జరిగితే కొప్పుల ఈశ్వర్ ఎందుకు ప్రశ్నించలేదన్నారు శ్రీధర్ బాబు.

# డబ్బుల తరలింపులో వెంకట్రామిరెడ్డి

## ఇసిని కలిసి ఫిర్యాదు చేసిన రఘునందన్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**


మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట రామిరెడ్డిపై మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఈడీకి ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీసీపీ రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఆధారంగా వెంకటరామిరెడ్డిపై మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేయాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెల్లపూర్‌లో వెంకటరామిరెడ్డి నివాసం రాజపుష్ప నుంచి కోట్ల రూపాయలు ఎన్నికల కోసం వినియోగించారని ఫిర్యాదులో తెలిపారు. పోలీస్ ఎస్కార్ట్ వాహనాల్లో వెంకటరామిరెడ్డి ఈ డబ్బులు తరలించారని ఆరోపించారు. రాధాకిషన్ రావు చెప్పిన కన్ఫెషన్ స్టేట్ మెంట్ ఆధారంగా వెంకటరామిరెడ్డి పై ఈడీ దర్యాప్తు చేయాలన్నారు. ఓటర్లకు డబ్బులు పంచినట్లు రాధా కిషన్ రావు రిమాండ్ రిపోర్ట్ లో చెప్పారని..దీని ఆధారంగా వెంకట రామిరెడ్డిపై మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేయాలని ఈడీకి ఫిర్యాదు చేశామన్నారు. మరో వైపు ఏప్రిల్ 8న వెంకటరామిరెడ్డిపై సిద్దిపేట త్రీ టౌన్ పీఎస్?లో ఎన్నికల నిబంధన ఉల్లంఘన కేసు కేసు నమోదైంది. సిద్దిపేటలో ఐకేపీ, ఈజీఎస్ ఉద్యోగులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారని ఎంపీ అభ్యర్థితోపాటు మాజీ సుడా చైర్మన్ రవీందర్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 7న సిద్దిపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులతో వెంకటరామ్ రెడ్డి రహస్యంగా సమావేశమయ్యారు. దాదాపు అర్ధరాత్రి వరకు ఈ భేటీ సాగింది. విషయం తెలుసుకుని కాంగ్రెస్, బీజేపీ నాయకులు అక్కడికి వెళ్లారు. దీంతో వెంకటరామిరెడ్డి తో పాటు ఉద్యోగులు అక్కడి నుంచి పరారయ్యారు.

# ఈ ప్రభుత్వం ఎన్ని రోజులు ఉం టుందో తెలియదు

## వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే: హరీష్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజులు ఉం టుందో తెలియదన్నారు. సోమవారం సిద్దిపేటలో జరిగిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఐదు సంవత్సరాలకు మించి అధికారంలో ఉన్న రాష్ట్రాలు చాలా తక్కువ అని గుర్తు చేశారు. కొన్ని రాష్ట్రాల్లో సెల్ఫ్ గోల్స్‌తో ఐదు సంవత్సరాల కంటే ముందే అధికారం కోల్పోయిందని చెప్పారు. తెలంగాణ మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమేనని స్పష్టం చేశారు. హరీశ్ రావు వ్యాఖ్యలు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారాయి. ఓ వైపు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలు, కొంత మంది మంత్రులు సీఎం రేవంత్ రెడ్డిపైతీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డిని నమ్మడం లేదని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. అందుకు ప్రధాని మోదీని కలిసినప్పుడు సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉండటమే ఇందుకు నిదర్శనమని ఉదహరిస్తున్నారు. అనిశ్చితికి మారు పేరైనా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉంటుందో.. ప్రభుత్వం ఎప్పుడు పడిపోతుందో తెలియక దినదిన గడం నూరేళ్ల ఆయుష్షు లాగా పాలన సాగిస్తున్నది. ఇలాంటి తరుణంలో హరీశ్ రావు వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



# బతుకమ్మ చీరల పెండింగ్ బిల్లులపై.. మంత్రి పొన్నంతో చర్చలు..

**సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు, కూరపాటి రమేష్ ల ఆధ్వర్యంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక జేఏసీ నాయకులు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ను సోమవారం కలిసి వారి నివాసంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో ఫోన్ లో మాట్లాడి ప్రతినిధులను ప్రజా భవన్ కు తీసుకొని వెళ్లి సమస్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడారు.భట్టి విక్రమార్క పెండింగ్ బిల్లులను క్లియర్ చేసే విధంగా ఆదేశాలు జారీ చేశారని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో జరిగిన చర్చలలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సిరిసిల్లకు వచ్చి మీడియా సమావేశం నిర్వహిస్తారని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ భేటీలో చెరుపల్లి సీతారాములు, కూరపాటి రమేష్ తో పాటు సిఐటియు నాయకులు మూషం రమేష్, సీపీఐ నాయకులు పంతం రవి, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిపై కేసు నమోదు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిపై కేసు నమోదైంది. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో నిబంధనలు ఉల్లంఘించారని ఎన్నికల ఫ్లయింగ్ స్కాడ్ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియామవళికి వ్యతిరేకంగా వెంకటరామిరెడ్డి ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎలక్షన్ ఫ్లయింగ్ స్కాడ్ ఫిర్యాదు మేరకు వెంకటరామిరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, ఆదివారం అర్ధరాత్రి ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కొందరు ప్రభుత్వ ఉద్యోగులతో ఓ భవనంలో రహస్యంగా సమావేశం పెట్టారని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఆరోపించిన విషయం తెలిసిందే. వెంకటరామిరెడ్డి ఉద్యోగులతో భేటీ అయిన భవనానికి తాళం వేసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఫిర్యాదు మేరకు వెంకటరామిరెడ్డిపై కేసు నమోదైంది.

# భవిష్యత్ బాగుండాలంటే కాంగ్రెస్‌ను ఆదరించండి

**ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :**

భవిష్యత్ బాగుండాలంటే కాంగ్రెస్‌ను ఆదరించాలని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... పెండింగ్ పనులను అన్నీ పూర్తి చేస్తామన్నారు. జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగంలో ఉంచుతామని తెలిపారు. దేహాలు ముక్కలు అయినా పర్వాలేదని దేశం కోసం పని చేసింది ఇందిరా గాంధీ కుటుంబమని చెప్పుకొచ్చారు. బీజేపీ మతాల గురించి తప్ప పనుల గురించి చెప్పరని విమర్శించారు. మోదీ వచ్చి ఆదిలాబాద్‌కు ఏం ఇచ్చారని ప్రశ్నించారు. మూతపడ్డ సీసీఐ పరిశ్రమ గురించే మాట్లాడలేద˘న్నారు. విద్య మీద బట్టల మీద 12 శాతం టాక్సీ వేసిందని.. పేదలను మరింత పేదలను చేసిందని విమర్శించారు. ప్రజలు తల్చుకుంటే ఎవ్వరిని ఎక్కడ కూర్చో బెట్టాలో అక్కడ కూర్చోబెడతారన్నారు. బీజేపీకి జంతువుల మీద ఉన్న ప్రేమ ప్రజల మీద లేదన్నారు. సచ్చిన శవాలకు బీజేపీ టాక్సీ వసూల్ చూశారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ఓట్లతో పక్కన పెట్టిన వారు ఇప్పుడు బీజేపీని పక్కన పెట్టాలని కోరారు. గ్యారంటిలకే గ్యారంటీ కాంగ్రెస్ పార్టీ అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# మోదీని ఓడిద్దాం దేశాన్ని రక్షిద్దాం

## -ఆమ్ ఆద్మీ పార్టీ సామూహిక సత్యాగ్రహం లో వక్తల ఉద్ఘాటన



ఖమ్మం/ అక్షిత బ్యూరో :

అప్రకటిత ఎమర్జెన్సీ నడుపుతున్న మోదీని ఓడించి, దేశాన్ని రక్షించాలని వివిధ పార్టీల నేతలు పిలుపునిచ్చారు.ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆద్వర్యంలో జాతీయ కమిటీ పిలుపు మేరకు కేజ్రీవాల్ అరెస్టు కు నిరసనగా స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్దగల ధర్నాచౌక్ లో జరిగిన సాముహిక సత్యాగ్రహ దీక్షల లో పాల్గొని వివిధ పార్టీల నేతలు మోదీ నిరంకుశ పాలన పై ధ్వజ ముంచెత్తారు.సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూల మాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రకటన రాగానే కేజ్రీవాల్ ను అరెస్టు చేయడం బిజెపి కుట్రపూరిత రాజకీయాలు కు నిదర్శనం అన్నారు.కేజ్రీవాల్ చరిస్మాకు బయపడే లిక్కర్ కుంభకోణం పేరుతో వెనక్కు తీసుకున్న పాలసీపై రాజకీయ కుట్రలు చేసి కేజ్రీవాల్ ను అక్రమం గా నిర్బంధం లో ఉంచారన్నారు. దేశానికి అప్రతిష్ట కూడగట్టి మోదీ ఇలాంటి అప్రజాస్వామిక విదానాలు అవలంబిస్తున్నాడని ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి ని ప్రజలు బలపర్చాలని కోరారు.కేజ్రీవాల్ ను వెంటనే విడుదల చేసి తప్పు సరిదిద్దు కోవాలని బిజెపిని హెచ్చరించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు మాట్లాడుతూ ఆమ్ఆద్మీపార్టీ కేజ్రీవాల్ ప్రతిష్ట ను దెబ్బతీయడానికే కేజ్రీవాల్ పై అక్రమ కేసులు మోపారని అన్నారు.కేజ్రీవాల్ రాజకీయ ప్రత్యర్దిగా రాజీలేని పోరాటం మోదీపై చేయబట్టే ఇండియా కూటమి తరపున స్టార్ క్యాంపెయిన్ చేయకుండా కేజ్రీవాల్ ను నిర్బందించారని విమర్శించారు.స్వతంత్ర ప్రతిపత్తి గల రాజ్యాంగ సంస్థల ను తమ అక్రమ వసూళ్ల కు రౌడీ గ్యాంగ్ గా వినియోగించుతున్న తీరు ఎలెక్టోరల్ బాండ్ల వ్యవహారం చూస్తే దేశానికి ప్రమాదకరం అయిన సంకేతాలు కనబడుతున్నాయని అన్నారు.ప్రజలు పోరాటం ద్వారా నే నియంతలనుండి రాజ్యాంగం సంస్థలు చట్టాలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మోదీ కేజ్రీవాల్ ను జైలులో పెట్టగలిగే ఆరే కాని ఆయన భావజాలం నుండి తప్పించుకోలేరని అన్నారు.కేజ్రీవాల్ విడుదల అయ్యే వరకు మోదీని గద్దె దించే వరకు తమ పోరాటం కొనసాగుతోందని అన్నారు.తెలంగాణా జన సమితి రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకర్రావు మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ విదానాలు అప్రకటిత ఎమర్జెన్సీ ని తలపిస్తున్నాయని అన్నారు.ఈ ఎన్నికల్లో ప్రజలు సంఘటితమై ప్రజాస్వామ్య రక్షణకై ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇండియా కూటమి ని బలోపేతం చేసి మోదీ నిరంకుశ పాలన అంతం చేయాలని అన్నారు.కేజ్రీవాల్ అరెస్టు అక్రమమని ఆయన్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సామూహిక సత్యాగ్రహం దీక్షల్లో ఆమ్ఆద్మీపార్టీ జిల్లా అద్యక్షులు స్వర్ణ సుబ్బారావు ప్రదాన కార్యదర్శి గంధం పుల్లయ్య ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్ సహాయ కార్యదర్శి సిద్దెల రాంబాబు కొత్తగూడెం భద్రాద్రి జిల్లా కన్వీనర్ చరపా పాపారావు దొర నాగేంద్ర బాబు సంగమేశ్వర ప్రసాద్ తదితరులు ఆప్ దీక్షలలో ప్రసంగించారు.సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్రశ్రీకాంత్ టిజేయస్ జిల్లా ప్రదానం కార్యదర్శి సర్థార్ సిపిఐ నాయకులు మేకల శ్రీనివాస్ రావు కార్మిక నాయకులు మందావెంకటేశ్వర్లు తదితరులు శిబిరం లో పాల్గొని దీక్షలకు మద్దతు తెలిపారు.బిఆర్ యస్ నేత నామ నాగేశ్వరరావు ఫోన్ ద్వారా నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించారు.దీక్షలో పాల్గొన్న వాలెంటీర్లు రఘుపతి రాఘవ రాజారాం పతిత పావన సీతారాం సబ్కో సమ్మతి దేబగువాన్ ఈశ్వర్ అల్లాతేరేనాం అంటూ చప్పట్లతో దీక్ష కొనసాగించారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలో ఇఫ్తార్ విందు





ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లాలో పని చేస్తున్న ముస్లిం ఉద్యోగులకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల (టీజీఓ) సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఖమ్మం టీజీవో భవన్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కార్యదర్శి ఎ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరినీ ఏకతాటి పైకి తీసుకొచ్చి ఏకం చేసేందుకు జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే తొలిసారిగా ఇఫ్తార్ విందును ప్రారంభించామని తెలిపారు.ఉద్యోగులకు అండగా ఉంటానని తెలిపారు.టీజీఓ నూతన రాష్ట్ర కార్యవర్గం మొదటి సారి ఖమ్మం వచ్చిన సందర్భంగా నేతలకు శాలువాలతో జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో టీజీఓ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నయూమ్ బాషా ఎన్వీ కృష్ణారావు జేవీ రామకృష్ణ సతీశ్ శ్రీనివాస రావు టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంగం వెంకట పుల్లయ్య విజయ్ కుమార్ ఖమ్మం జిల్లా టీఎన్జీఓ సంఘం నాయకులు కొణిదల శ్రీనివాసరావు గుంటుపల్లి శ్రీనివాసరావు పొట్టపింజర రామయ్య గంగవరపు బాలకృష్ణ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలకు మౌళిక సదుపాయాల కల్పన ..ఎంపిడిఒ శేషగిరిశర్మ



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ మండల పరిధిలోని 75 జిల్లా పరిషత్ ఉన్నత, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పనకు ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించగా ఆమోదం లభించిందని, వేసవి సెలవు ల్లో పనులు ప్రారంభిస్తామని మిర్యాలగూడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.శేషగిరి శర్మ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టబోయే పనులకు సంబంధించి మండల విద్యాధికారి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారితో సోమవారం సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఆవాస ప్రాంతంలో సీనియర్ సంఘ బంధం అధ్యక్షురాలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి చైర్మన్ గా నామినేట్ చేయబడ్డారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ప్రతి తరగతి నుండి ముగ్గురు తల్లులతో తల్లుల కమిటీని ఏర్పాటు చేసి కమిటీ తీర్మానంతో పనులు చేపట్టే కాంట్రాక్టర్ ను గుర్తిస్తామని తెలిపారు. 75 పాఠశాలలకు మంచినీటి సౌకర్యం, మైనర్ మేజర్ రిపేర్, టాయిలెట్స్ రిపేర్, నూతన మరుగుదొడ్ల నిర్మాణం, ఎలక్ట్రిఫికేషన్ తదితర పనులు చేపట్టుటకు రూ.2.75ల కోట్ల అంచనాలతో రూపొందించామని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో పనులు ప్రారంభిస్తామని పాఠశాల పున ప్రారంభం నాటికి అన్ని పాఠశాలలో పనులు పూర్తయి అన్ని సౌకర్యాలతో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సమీక్షలో మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్, పంచాయతీరాజ్ ఏఇ చిల్లంచర్ల ఆదినారాయణ, ఎంపీఓ పద్మ, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్ పాల్గొన్నారు.

# ఆత్మకూర్( యస్ )మండల పాస్టర్స్ పెలోషిఫ్ ఆధ్వర్యంలో దేశం కొరకు ప్రార్ధన



సూర్యాపేట అక్షిత ప్రతినిధి:

సోమవారం స్థానిక ఆత్మకూర్ (యస్ ) మండల కేంద్రంలోని నెమ్మికల్ లో డబ్ల్యూ. యం. ఇ. షాలోమ్ ప్రార్ధన మందిరం నందు ఆత్మకూర్ యస్ మండలం అధ్యక్షులు రెవ. డా. జి. శాంతయ్య ఆధ్వర్యంలో ఘనంగా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమనీకి సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ సమైక్యత కొరకు పాటుపడాలని,భారతదేశం సెక్యులర్ దేశం అనీ అన్నీ మతాలకు, కులాలకు భిన్నత్వం లో ఏకత్వం అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట పట్టణ అధ్యక్షులు ఐ. పి.సి. ఎలషడ్డాయి ప్రార్ధన మందిరం తాళ్లగడ్డ పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్ సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ లు పాల్గొని దేశం కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. వాక్యపదేశకులు రెవ. డా. పంది మార్కు ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ యడవెల్లి అబ్రాహాము, రెవ. పుల్లూరు బోయాజ్, పాస్టర్ సూరబోయిన దావీదు, శ్యాగ యాకోబు, బాలరాజు, నర్సింహా చారి,పాస్టర్ రెవ. డా. జలగం జేమ్స్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నామ ఉగాది శుభాకాంక్షలు

## -పాతకు స్వస్తి చెప్పి కొత్త వెలుగును ఆస్వాదిద్దాం

## -బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి ఎంపీ నామ నాగేశ్వరరావు ఆకాంక్ష



ఖమ్మం/ అక్షిత బ్యూరో :

బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ ఏడాదిని క్రోధి నామ సంవత్సరం అని కూడా అంటారని నామ పేర్కొన్నారు.సృష్టి ఆరంభానికి సంకేతంగా ఉగాదిని జరుపుకుంటారని చెప్పారు. నిండుగ వెలుగునిచ్చే పండుగ ఉగాది అన్నారు.ఉగాది పండుగ వేళ శిశిర రుతువుకు వీడ్కోలు పలికి వసంత రుతువుకు స్వాగతం పలుకుదామని అన్నారు. రైతులు కొత్త పంటలను వేసి కొత్త జీవితానికి నాందిగా ఉగాది వేడుకను జరుపుకుంటారని అన్నారు. ఉగాది అంటే అందరికీ గుర్తొచ్చేది ఉగాది పచ్చడి అని ఆరు రుచుల కలయికతో ఉండే ఈ పచ్చడి తెలుగువారందరికీ ఎంతో ప్రత్యేకమన్నారు. తీపి కారం పులుపు చేదు ఉప్పు అనే షడ్రుచుల కలయిక జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలు మంచి చెడుల గురించి అనుభవాలు గురించి వివరిస్తుందన్నారు.ఈ సందర్భంగా రైతులు పశువులకు ప్రత్యేక పూజలు కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులు స్నేహితులతో కలసి సుఖ సంతోషాల నడుమ వైభవంగా జరుపుకోవాలని నామ ఆకాంక్షించారు. కొత్త ఆశలకు, కలలకు కృషికి నాంది పలికే ఈ శుభదినం ఉగాది అన్నారు. ఈ సంవత్సరం అందరి జీవితంలో శ్రేయస్సు, సంతోషం నింపాలని కోరుకుందామని అన్నారు. క్రోధినామ సంవత్సరం మనలోని కోపాన్ని, ద్వేషాన్ని జయించి, ప్రేమ,సహనంతో ముందుకు సాగేలా చేస్తుందని అన్నారు. అందరికీ మంచి ఆరోగ్యం మంచి పంటలు శుభం కలగాలని అన్నారు. గడిచిన కాలం భారం వదలి భవిష్యత్ ఆశతో ముందుకు సాగడానికి ఉగాది ఒక అవకాశం అన్నారు. ఈ కొత్త సంవత్సరం అందరికీ కొత్త దిశా నిర్దేశం చూపించాలన్నారు. మన జీవితాలను మెరుగుపర్చుకోవడానికి ఒక అవకాశం కల్పిస్తుందన్నారు. మనకు ధైర్యం ఓర్పు పట్టుదల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందన్నారు. జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు. మనలోని నైపుణ్యాలను సృజనాత్మకతను బయటకు తీసుకురావడానికి అవకాశం కల్పిస్తుందన్నారు.సమాజానికి సేవ చేయడానికి శుభ ఫలితాలు రావడానికి మంచి అవకాశం కూడా కల్పిస్తుంద న్నారు.ఈ కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను కల్పిస్తుందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు.



ఖమ్మం/అక్షిత బ్యూరో :




ఖమ్మం నగరంలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలు సంబురంగా జరిగాయి.నూతన తెలుగు సంవత్సరానికి సాంప్రదాయ సిద్ధంగా విద్యార్థులు స్వాగతం పలికారు.పాఠశాలను మామిడి తోరణాలతో అందంగా ముస్తాబు చేసి సాంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు కనువిందు చేశారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని విద్యార్థులు ఆరగించి తెలుగు సాంప్రదాయాన్ని ప్రతిబింబించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ క్రోధి నామ తెలుగు సంవత్స రాదిలో ప్రతి ఒక్కరిలో సుఖ సంతోషాలు వెల్లి విరియాలని ఆకాంక్షించారు.తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించడానికి ఉగాది పర్వదినం ప్రతి ఒక్కరిలో సాంప్రదాయ వెలుగులు నింపుతుందన్నారు. మన తెలుగు సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...



జనగామ, అక్షిత ప్రతినిధి:

పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.సోమవారం ధర్మకంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖపోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఎస్సీ నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విచ్చేసి 86 మంది దరఖాస్తు చేసుకోగా మూడు నెలల కాల పరిధి శిక్షణ కార్యక్రమాలకు 55 మంది హాజరైనట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి దయానందరాణి కలెక్టర్కు వివరించారు. అనంతరం కలెక్టర్ శిక్షణ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం జూన్ లో గ్రూప్-1, ఆగస్టులో గ్రూప్ -2 పరీక్షలతో పాటు ఉపాధ్యాయ పరీక్ష లు ఉన్నందున పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న షెడ్యూల్ కులాల యువత అభ్యున్నతికి ఆర్థికంగా చేయూత అందివ్వాలని గొప్ప ఉద్దేశంతో భోజన వసతి తో కూడిన శిక్షణ కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమాలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఏర్పాటు చేసినందున సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అంతేకాక ఇతరత్రా బ్యాంకు, స్టాఫ్ సెలక్షన్, బి హెచ్ ఈ ఎల్, ఎన్టిపిసి, కోల్, వంటి ప్రముఖ సంస్థలలో ఉద్యోగాల కొరకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటూ, ఆత్మ ధైర్యంతో, ఆశాభావంతో, పోటీ తత్వాన్ని అలవర్చుకొని శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలన్నారు.ఆన్లైన్లో కూడా పోటీ పరీక్షలకు సంబంధించి అత్యంత విలువైన విజ్ఞానాన్ని అందించే వీడియోస్ లభ్యమవుతున్నాయని, విద్యార్థులు గమనించి ప్రతిక్షణం విలువైనదిగా గ్రహిస్తూ, నిరంతరం తప్పిస్తూ ఇష్టతతో కోరుకున్న రంగంలో ఉద్యోగం పొందాలన్నారు.ప్రతివారం యువత పొందిన శిక్షణపై అధ్యాపకులు పరీక్షలు నిర్వహిస్తున్నందున శ్రద్ధ వహించాల న్నారు. రోజువారి దినపత్రికలు అధ్యయనం చేయాలని కరెంట్ అఫైర్స్ పై దృష్టి పెట్టాలన్నారు. నిరంతరం తపిస్తే గెలుపు మీదే అవుతుందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి అధ్యాపకులు, నిర్వాహకులు కవిత, సి.హెచ్. రామనర్సయ్య, ఆర్. అనిల్, వసతి గృహ సంక్షేమ అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డాక్టరేట్ అవార్డు గ్రహీత సిత్లా నాయక్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :


ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కోక్యతండా కి చెందిన హలవత్ సిత్లా నాయక్ సామాన్య పేద కుటుంబంలో పుట్టీనా సమాజ సేవలో డాక్టరేట్ అందుకున్నారు.ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు డాక్టర్ అవార్డు గ్రహీతగా గుర్తించి ఉగాది పురస్కారంగా ఏప్రిల్ 6 న డాక్టరేట్ పట్టాను హైదరాబాదులో అందుకున్నారు.ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# మోడీ బిల్డప్‌నే మోయడం అవసరమా?




భారత దేశంలో, పాలక వ్యవస్థలన్నీ కలసి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని మూడోసారి ప్రతిష్టించడానికి పథకాలు వేస్తున్నాయి. ఎన్నికలలో ఓటు వేసి గెలిపించవలసిన ప్రజలను మానసికంగా సిద్ధం చేయాలనుకుంటున్నాయి. నిజానికి మోడీని త్రీడీలో తీసుకువచ్చిన మొదటి రోజు నుంచి ఈ వ్యూహం వుంది. ఇప్పుడు ఆయన మూడవసారి అధికారంలోకి రావడం అనివార్యమనే మోత పరమార్థం అదే. ఎలాగూ గెలిచే మోడీని ఎదుర్కోవడం వృథా అని నూరిపోయడం అందులో భాగమే. తెలుగు నాట సీనియర్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అదే తరహాలో మోడీని మోయడం అనివార్యమని నమ్ముతూ ఆ ప్రచారానికి ఊతమిస్తున్నారు. గత పదేళ్ల నుంచి మోడీకే వత్తాసునిస్తున్న ముఖ్యమంత్రి జగన్ కూడా బిజెపి జోలికి పోకుండా తన వంతు సహాయం అందిస్తున్నారు. ఇక తెలంగాణలో ఓటమిపాలైన మాజీ సిఎం కెసిఆర్ కూడా కాంగ్రెస్‌నే ఏకైక శత్రువుగా భావిస్తూ బిజెపికి పరోక్షంగా సహకరిస్తున్నారు. జాతీయ మీడియా దాదాపుగా మోడియాగా మారిపోగా తెలుగు మీడియా కూడా ప్రాంతీయంగా తమకు నచ్చిన వారికి మద్దతిస్తూ జాతీయ స్థాయిలో బిజెపికి అనుకూలమైన రాగాలే వినిపిస్తున్నది. ఏతావాతా బిజెపి హ్యాట్రిక్ విజయం గురించి వారికన్నా ఎక్కువగా ఈ శక్తులు ప్రచారం చేస్తున్నాయి. వామపక్షాలు గానీ, బిజెపి ఎన్‌డిఎకు వ్యతిరేకంగా ఏర్పాటైన 'ఇండియా' దండగమారి ప్రయత్నమనీ, వామపక్షాలు ఏదో సైద్ధాంతికంగా వ్యతిరేకించడం తప్ప చేయగలిగింది లేదనీ అహెూరాత్రులు అపహాస్యం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలుగా పోరాడటం జరుగుతుందనే కనీస ప్రజాస్వామిక సంప్రదాయాన్ని కూడా భరించలేకపోతున్నాయి.

**రాజకీయ ప్రత్యామ్నాయాల నేపథ్యమేమిటి?**

నిజంగానే ఇది చాలా విడ్డూరమైన పరిస్థితి. దేశ విదేశాలలోని గుత్తాధిపతులు మోడీ రాక కోసం ఎందుకంత పరితపిస్తున్నారనేది ఆలోచించవలసిన అంశం. గతంలో కాంగ్రెస్ అవిచ్ఛిన్నంగా ముప్పై ఏళ్లు దేశాన్ని పాలించింది. ప్రతిపక్షాలకు చాలా తక్కువ సీట్లే వుండేవి. బెంగాల్, కేరళ, తమిళనాడు, పంజాబ్ వంటి చోట్ల తప్ప బలమైన ప్రత్యామ్నాయ పక్షాలు, కూటములు కూడా వుండేవి కావు. అయినా ప్రతి ఎన్నికలోనూ కాంగ్రెస్‌ను ఓడించేందుకు విస్తారమైన ప్రయత్నం జరిగేది. అందుకు గల అవకాశాలకు తగినట్టు వేదికలను ఏర్పాటు చేయడం జరుగుతుండేది. ఆ క్రమంలోనే 1957లో కేరళలో ఇఎంఎస్ నంబూద్రిపాద్ నాయకత్వాన తొలి కాంగ్రెసేతర కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది. 1967 నాటికి ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలచ్చాయి. 1977లో ఇందిరా గాంధీ ఎమర్జన్సీ తర్వాత ప్రతిపక్షాల ఐక్యత దాన్ని ఓడించడానికి దారితీసింది. రాష్ట్రాలలోనూ కేంద్రంలోనూ ఏర్పడిన ఈ ప్రభుత్వాలు పూర్తి కాలం సాగకుండా కేంద్రం కుట్రలు చేసింది. ప్రతిపక్షాల అనైక్యతా అందుకు దోహదం చేసింది. ఎమర్జన్సీతో ఓడిపోయిన ఇందిరా గాంధీ తిరిగి అధికారం లోకి రాగలిగారు. ఆమె దారుణ హత్య తర్వాత ఆమె కుమారుడు రాజీవ్ గాంధీ సానుభూతి వెల్లువలో చరిత్రలోనే లేనంత పెద్ద మెజారిటీతో అంటే 400 పైన స్థానాలతో ప్రధాని అయ్యారు. ఇప్పుడు పాలన చేస్తున్న బిజెపికి ఆ ఎన్నికల్లో రెండంటే రెండు సీట్లే వచ్చాయి. ఆ 1984 ఎన్నికల్లో బెంగాల్‌లో సిపిఎం, ఎ.పి లో ఎన్టీఆర్ నేతృత్వంలో టిడిపి మాత్రమే నిలబడగలిగాయి. అంతేగానీ పలాయన మంత్రం పాడింది లేదు. 1989లో వి.పి.సింగ్ ప్రభుత్వం కూడా వచ్చింది. రాజీవ్ గాంధీ హత్య తర్వాత మళ్లీ పి.వి నరసింహారావు మైనార్టీ ప్రభుత్వం వచ్చింది. ఈ కాలంలోనే బిజెపి మత రాజకీయాలను అయోధ్య వంటి సమస్యలనూ పెంచుతూ శక్తి పెంచుకున్నది. 1989, 1996-97 లలో కేంద్రంలో విఫల యత్నాలు చేసి 1998లో తొలిసారి అధికారం చేపట్టగలిగింది. మారిపోయిన తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మద్దతు అందుకు ప్రధాన కారణమైంది. వాజ్‌పేయి పాలనా సమర్థతలో దేశం వెలిగిపోతుంది అని ప్రచారం మోగించిన కాలం కూడా మర్చిపోలేము. 2004లో మళ్లీ యుపిఎ సర్కారు ఏర్పడే వరకూ చంద్రబాబు వారికే మద్దతుగా వున్నారని మర్చిపోరాదు. వాజ్‌పేయికి స్వంతంగా మెజార్టీ లేని మాట నిజమే గాని బలపరిచే పార్టీలు చాలా వుండేవి. అయినా ఓటమిపాలు కాక తప్ప లేదు. తర్వాత మన్మోహన్ సింగ్ నాయకత్వంలో వామపక్షాల మద్దతుతో ఏర్పడిన యుపిఎ ప్రభుత్వం రెండు పర్యాయాలు పాలన చేసింది.

**అవకాశవాదం అనర్థం**

అనేక ప్రాంతీయ పార్టీల అవకాశవాదం, కాంగ్రెస్ బలహీనపడటం, వామపక్షాలు ప్రతికూల పరిస్థితిలో పడటం, దేశంలో పాలక వర్గాలు మతవాద మితవాద రాజకీయాలను ప్రోత్సహించడం, సరళీకరణ విధానాలు అనివార్యంగా మత మార్కెట్ తత్వాలను ప్రోత్సహించడం వంటి కారణాల వల్ల బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు పట్టు పెంచుకున్న మాట నిజం. దేశ విదేశీ గుత్తాధిపతులు, ఫైనాన్స్ పెట్టుబడి శక్తులు కూడా ఆయనకు దన్నుగా నిలిచిన మాటా నిజం. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజాస్వామిక విలువలనే బలహీనపరిచే ప్రయత్నాలు కూడా కాదనలేనివి. అయితే ఈ కారణాలన్నీ ప్రత్యామ్నాయం కోసం పోరాడవలసిన అవసరాన్ని మరింత పెంచుతాయే గాని తగ్గించవు. ఎందుకంటే వీటి అంతిమ ఫలితం మోసేది శ్రమజీవులు, సామాన్య ప్రజానీకమే. అలాంటి ప్రత్యక్ష దాడులే మనం చూస్తున్నాం. ఆ ప్రజలు అందుకు వ్యతిరేకంగా ఒక్కతాటిపై నిలవకుండా మతపరమైన విభజనలు, విద్వేషాలు పెంచడం కూడా జరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మరింత ఐక్యంగా నిలబడి పొంచివున్న ప్రమాదాన్ని ప్రతిఘటించవలసి వుంటుంది. పాలక వర్గాలు స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతకైనా దిగజారతాయనే వాస్తవిక అవగాహన లేకుండా ఏదో అవకాశవాదాలతో అంచనా వేసుకోవడం ఎక్కడకు దారితీస్తుంది?

## 4 కంపెనీల రిజిస్ట్రేషన్లు రద్దు




ఆర్‌బిఐ ఆదేశాలు, చట్టబద్ధమైన నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకుగాను %ా% రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాలుగు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, ఓ ప్రైవేటు బ్యాంక్‌పై కఠిన చర్యలు తీసుకుంది. నాలుగు ఎన్‌బీఎఫ్‌సీల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను రద్దు చేసింది. అలాగే ఓ ప్రైవేటు బ్యాంకుకు రూ.1 కోటి జరిమానా విధించింది. 'రుణాలు, అడ్వాన్సులు చట్టబద్ధమైన ఇతర పరిమితులు'పై ఆర్‌బిఐ మార్గదర్శకాలను పాటించనందుకుగానూ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు రూ.1 కోటి పెనాల్టీ విధించింది. తమ ఆదేశాలు, చట్టబద్ధమైన నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు ఈ బ్యాంకుకు ఇదివరకే షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఆర్బీఐ రిజిస్ట్రేషన్ రద్దు చేసిన కంపెనీలలో %ా% ఉత్తరప్రదేశ్‌కు చెందిన కుండల్స్ మోటార్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, తమిళనాడుకు చెందిన నిత్య ఫైనాన్స్ లిమిటెడ్, పంజాబ్ ఆధారిత భాటియా హైర్ పర్చేజ్ ప్రైవేట్ లిమిటెడ్, హిమాచల్ ప్రదేశ్ ఆధారిత జీవన్‌జ్యోతి డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్ లిమిటెడ్ ఉన్నాయి. ఆర్బీఐ చట్టంలో నిర్వచించిన విధంగా ఈ కంపెనీలు ఇప్పుడు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్ వ్యాపార లావాదేవీలను నిర్వహించలేవు.

## బేనీషా మామిడికి గిరాకీ - టన్ను రూ.2 లక్షలు..!

చిత్తూరు : మామిడి పంట దిగుబడిలో చిత్తూరు జిల్లా మొదటి స్థానంలో ఉంది. టేబుల్ రకం మామిడికాయల సాగులో చిత్తూరుకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రతీ సంవత్సరం చిత్తూరు నుండి మామిడికాయలను ఎక్కువగా విదేశాలకు ఎగుమతి చేస్తారు. అయితే ఈ ఏడాది మాత్రం ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా %ా%టేబుల్ రకం మామిడి కాయల దిగుబడి ఆశించినంత రాలేదు. కనీసం 10 శాతం పంటైనా దిగుబడి రాకపోవడంతో ఉన్న పంటకే మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. కనీవినీ ఎరుగని రీతిన మార్కెట్‌లో మామిడి కాయల ధరలు కొండెక్కుతున్నాయి. ఫలరాజుగా పేరొందిన బేనీషా మామిడి పండ్లు టన్ను ప్రస్తుతం రూ.2 లక్షలు పలుకుతోంది. సామాన్యులు దీన్ని కొనలేకపోయినా సాగు చేసిన రైతులకు మాత్రం సిరులు కురిపిస్తుంది.



# 15 కోట్ల మార్క్‌కు డిమ్యాట్ ఖాతాలు

## ఏడాదిలో కొత్తగా 3.5 కోట్ల ఎకౌంట్స్ జారీ

న్యూఢిల్లీ :

ఏడాది కాలంలో సగటున ప్రతి నెలా 30 లక్షలకు పైగా కొత్త డీమ్యాట్ ఖాతాలు నమోదయ్యాయి. 202021లో 1.4 కోట్ల కొత్త డిమ్యాట్ ఖాతాలు తెరుబడ్డాయి.దేశంలో సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్‌ఎల్), నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్‌ఎస్‌డిఎల్)లు డిమ్యాట్ ఖాతాలను తెరవడం, నిర్వహించడం చేస్తున్నాయి. గడిచిన ఏడాదిలో ఈ సంస్థలు వరుసగా 11.9 శాతం, 15.14 శాతం పెరుగుదలను సాధించాయి. 2023 మార్చి ముగింపు నాటికి దేశంలో ఈ రెండు సంస్థలు కలిసి 11.45 కోట్ల డిమ్యాట్ ఖాతాలను అందించాయి. భారత మార్కెట్లపై పలు ఏజెన్సీలు అంచనాలు పెంచడం, మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు




గడిచిన ఆర్థిక సంవత్సరం (202324)లో రికార్డ్ స్థాయిలో కొత్తగా 3.7 కోట్ల డిమ్యాట్ ఖాతాలు తెరిచారు. అంతక్రితం ఏడాదితో పోల్చితే 32 శాతం అధికం. స్టాక్ మార్కెట్‌లో నేరుగా పెట్టుబడులపై ఆసక్తులు పెరగడంతో భారీ సంఖ్యలో కొత్త ఖాతాలు నమోదవుతున్నాయి. 2024 మార్చి ముగింపు నాటికి దేశంలో మొత్తం డీమ్యాట్ ఖాతాలు 15 కోట్లు దాటి నూతన మైలురాయిని చేరుకున్నాయి. ఈక్విటీ మార్కెట్ల నుంచి ఆకర్షణీయ రాబడులను పొందవచ్చనే ఆలోచనలతో అనేక మంది డిమ్యాట్ ఖాతాలను తెరిచారు. గడిచిన పెరగడం, ఈక్విటీలపై యువత ఆసక్తి, పలు కంపెనీలు ఐపిఒలకు రావడం తదితర అంశాలు డిమ్యాట్ ఖాతాల పెరుగుదలకు ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2023-24లో ఐపిఒల ద్వారా ద్వారా 76 కంపెనీలు రూ.61,921 కోట్ల నిధులు సమీకరించాయి. అదే ఏడాది సెన్సెక్స్ నిఫ్టీలు వరుసగా 24.85 శాతం, 28.61 శాతం చొప్పున రిటర్న్‌లను అందించాయి. బిఎస్ఇ మిడ్ క్యాప్ సూచీ 63.4 శాతం, స్మాల్ క్యాప్ 60 శాతం చొప్పున పెరిగాయి.

# త్వరలో యుపిఐతో నగదు డిపాజిట్

యుపిఐ సాంకేతికతను మరింత విస్తరించాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. తాజాగా నగదు డిపాజిట్లను సైతం యుపిఐ ద్వారా చేసే సదుపాయాన్ని త్వరలో తీసుకురానున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు. ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ మూడు రోజుల సమావేశాల అనంతరం శుక్రవారం దాస్ మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు క్యాష్ డిపాజిట్ మిషన్ (సిడిఎం) లో డెబిట్ కార్డు ద్వారా మాత్రమే నగదు డిపాజిట్ చేసే వెసులుబాటు ఉంది. త్వరలో యుపిఐని ఉపయోగించి కూడా సిడిఎంలో డబ్బును జమ చేసే వెసులుబాటును తీసుకొస్తున్నట్లు దాస్ తెలిపారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో డెబిట్ కార్డ్ సాయంతో ఎటిఎంల్లో నగదు ఉపసంహరి ంచుకునే వీలుండేదని.. యుపిఐ రాకతో కార్డ్ లేకుండా నగదు పొందే సౌలభ్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. అలాగే యుపిఐ తోనూ త్వరలో నగదు డిపాజిట్లు చేసుకోవచ్చన్నారు. వరుసగా ఏడో సారి కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించామన్నారు. రెపో రేటును 6.5 శాతంగానే కొనసాగించాలని ఆర్‌బిఐ భావించిందన్నారు.




www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

**బిజినెస్..**

## రామ్కీ ఇన్‌ఫ్రాకు బహుళ అవార్డులు



హైదరాబాద్:

నిర్మాణ పరిశ్రమ అభివఅద్ధి మండలి (సిఐడిసి) నిర్వహించిన 15వ విశ్వకర్మ అవార్డ్స్ 2024లో తమకు బహుళ అవార్డులు దక్కినట్లు రామ్కీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ తెలిపింది. తాము అద్భుతమైన విజయాలను అందుకున్నట్లు వెల్లడించింది. నిర్మాణ రంగంలో స్థిరత్వం పట్ల కంపెనీ చూపుతున్న నిబద్ధతకు ఈ ప్రశంసలు నిదర్శమని తెలిపింది. ఉత్తమ నిర్మాణ ప్రాజెక్టులు, సామాజిక అబివృద్ధి, ఉత్తమ వృత్తి, ఆరోగ్యం, భద్రత విభాగాల్లో నాలుగుఅవార్డులను పొందినట్లు పేర్కొంది.

## హాయర్ నుంచి హెక్సా ఇన్వర్టర్ టెక్నాలజీ ఏసిలు

న్యూఢిల్లీ :

హెక్సా ఇన్వర్టర్ టెక్నాలజీతో పనిచేసే సూపర్ హెవీ డ్యూటీ రేంజ్ ఎయిర్ కండీషనర్ (ఎసి)లను మార్కెట్ లోకి విడుదల చేసినట్లు హయర్ ఇండియా తెలిపింది. ఈ టెక్నాలజీతో దాదాపు 65 శాతం ఇంధన ఆదా అవుతుందని పేర్కొంది. 5 ఏళ్ల కాంప్రెహెన్సివ్ వారంటీతో పాటు రూ.15,990ల విలువైన గ్యాస్ ఛార్జింగ్, రూ.8000 వరకు క్యాష్ బ్యాక్, రూ.1500 విలువ చేసే ఉచిత స్టాండర్డ్ ఇన్ స్టాలేషన్, 12 ఏళ్ల పాటు కంప్రెషర్ వారంటీని అందిస్తున్నట్లు తెలిపింది. ఈ మోడళ్లు రూ.49,990 ప్రారంభ ధరతో లభిస్తాయని పేర్కొంది.

Haier
More Creation, More Possibilities

# కుమార్తె ప్రేమ పెళ్లి

## మోసం చేసిందంటూ తండ్రి ఫ్లెక్సీ

**రాజన్నసిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

తమ బిడ్డలు ప్రేమపెళ్లిళ్లు చేసుకుంటే.. తండ్రులు ఆగ్రహావేశాలకు లోనవుతారు. పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదంటే హత్యలు చేయడం వంటివి చేస్తుంటారు. కానీ ఈ తండ్రి మాత్రం ప్రేమ పెళ్లి చేసుకున్న తన కుమార్తె ఫ్లెక్సీకి నివాళులర్పించాడు. తన బిడ్డ చనిపోయిందంటూ ఆ ఫ్లెక్సీలో పేర్కొన్నాడు. ఈ ఘటన సిరిసిల్ల పట్టణంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన చిలువేరి మురళి కూతురు చిలువేరి అనూష్ణ ఇంజినీరింగ్ ఫస్టియర్ చదువుతుంది. అయితే తాను ప్రేమించిన యువకుడితో ఇటీవలే ప్రేమ వివాహం చేసుకుని వెళ్లిపోయింది అనూష్ణ. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన తండ్రి మురళి.. తన బిడ్డ చనిపోయిందంటూ ఆమె ఫొటోతో ఓ ఫ్లెక్సీ తయారు చేయించాడు. జననం 03-01-2006.. మరణం 07-04-2024 అని రాయించాడు.తన బిడ్డ తనను మోసం చేసిందని ఆ తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. మా అమ్మాయిని ట్రాప్ చేసి మోసం చేశారు. ఇలాంటి బిడ్డల పట్ల జాగ్రత్తగా ఉండాలి. తల్లిదండ్రులకు అన్యాయం చేయొద్దు.. మీ కాళ్లు మొక్కుతా.. అని చిలువేరి మురళి రెండు చేతులు జోడించి వేడుకున్నాడు.

# శ్రీవారి ఆలయంలో సాలకట్ల వసంతోత్సవాలు

## ఈ నెల 21 నుంచి 23 వరకు ఉత్సవాల నిర్వహణ

**తిరుమల, అక్షిత ప్రతినిధి :**

శ్రీవారి ఆలయంలో ఈ నెల 21 నుంచి 23 వరకు మూడు రోజుల పాటు సాలకట్ల వసంతోత్సవాలు జరుగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. 21న ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా మలయప్ప స్వామివారు మాడవీధుల్లో విహరించనున్నారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు. రెండో రోజు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు బంగారు రథంపై భక్తులను అనుగ్రహిస్తారు. ఆ తర్వాత వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. 23న శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారితో పాటు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవంలో పాల్గొంటారు. సాయంత్రానికి ఆలయానికి చేరుకుంటారు. ఉత్సవాల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు.పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 6.30 గంటల వరకు ఆస్థానం జరుగుతంది. వసంత ఋతువులో మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించడంతో పాటు వివిధ ఫలాలను నివేదిస్తారు. వసంతోత్సవం సందర్భంగా 23న అష్టదళ పాదపద్మారాధన, 21 నుంచి 23 వరకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది.

# కుంగిన ప్లాట్‌ఫామ్

## ప్రయాణికులకు తప్పిన ముప్పు

**విశాఖపట్టణం,అక్షిత ప్రతినిధి :**

విశాఖ రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం రైల్వేస్టేషన్‌లోని 3,4ప్లాట్‌ఫార్మ్ మధ్య ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పాక్షికంగా కుంగింది. ఈ సమయంలో ప్రయాణికులు తక్కువ సంఖ్యలో ఉండడంతో ఎలాంటి నష్టం జరుగలేదు. అయితే బ్రిడ్జి కింద ఉన్న విద్యుత్ తీగలు తెగిపోవడంతో సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.అదే సమయంలో ప్లాట్‌ఫాంపైకి వస్తున్న వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ రైలును వెంటనే నిలిపివేసి మరమ్మతు చర్యలు చేపట్టి రైలు వెళ్లడానికి అనుమతించారు. విషయం తెలుసుకున్న వాల్తేరు రైల్వే డీఆర్‌ఎం సౌరబ్ ప్రసాద్ బ్రిడ్జ్‌ను పరిశీలించారు. రేపటికల్లా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు.

# ప్రజల జీవితాల్లో ఉగాది నవవసంతం నింపాలి

## నల్లమోతు భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది ప్రజల జీవితాల్లో నవవసంతాన్ని నింపి, శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేలా దీవించాలని ప్రకృతిమాతను ఆయన ప్రార్థించారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు.శ్రీక్రోధి నామ సంవత్సరంలో అంతా శుభమే జరగాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలంతా ఆయుర్ ఆరోగ్యాలతో తులతూగాలని వేడుకున్నారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రతీ ఇంటా సిరిసంపదలు, ఆనందోత్సాహాలు నిండాలని కోరారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా మారాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఉగాది పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. భారతీయ సంస్కృతిని చాటిచెప్పేలా మహోన్నతంగా ఉగాది పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ ఏడాది వానలు సమృద్ధిగా కురిసి రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని అభిలషించారు. ఉగాది నుంచి కాలచక్రం తిరిగి మొదలవుతుంది. చెట్లు చిగురిస్తూ ప్రకృతిలో నూతనోత్తేజం నెలకొంటుంది. వ్యవసాయ పనులను రైతన్నలు ఉగాది నుంచే ప్రారంభిస్తారు. అందుకే ఉగాదిని వ్యవసాయ నామ సంవత్సరంగా పిలుచుకుంటాం అని భాస్కర్ రావు పేర్కొన్నారు.



# నా గుండె చప్పుడు కొడంగలే

- నన్ను కిందపడేయాలని చూస్తున్నారు
- కొడంగల్‌కు ఎవరూ చేయని అభివృద్ధి చేశా
- 4 వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టును తీసుకొచ్చా
- కొడంగల్ ను అభివృద్ధి చేయనీయొద్దని డీకే అరుణ కుట్ర
- అసలు కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి?
- ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా?
- రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా?
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా?
- ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా?
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- మండలాల వారీగా కాంగ్రెస్ నేతలతో సీఎం సమీక్ష
- భారీ మెజార్టీయే లక్ష్యంగా దిశానిర్దేశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





కొడంగల్‌లో తనని కింద పడేయాలని కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని.. 75 ఏళ్లలో కొడంగల్‌కు ఎవరూ చేయని అభివృద్ధి చేశానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొడంగల్ పర్యటనలో ఉన్న ఆయన సోమవారం సాయంత్రం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కొడంగల్‌కు తాను మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్, వెటర్నరీ కాలేజ్ తీసుకొచ్చానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కరువు ప్రాంతంగా ఉన్న కొడంగల్ ప్రాంతాన్ని 4 వేల కోట్ల రూపాయలతో నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును తీసుకొచ్చానని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చారా అని బీజేపీ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను సీఎం ప్రశ్నించారు. కొడంగల్ ను అభివృద్ధి చేయనీయొద్దని డీకే అరుణ కుట్ర చేస్తున్నారన్నారు."అసలు కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా? రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా? ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా?" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.పదేండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్ లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్రూం ఇచ్చిందా అని సీఎం ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని స్పష్టం చేశారు.ఓట్ల కోసం మతాల మధ్య గొడవలు పెట్టాలని కొందరు ప్రయత్నిస్తున్నారని.. పదేండ్లు ప్రధానిగా ఉన్న మోదీ ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. పదేండ్లు ప్రధానిగా ఉన్న మోదీ మళ్లీ ఓటేస్తే చంద్రమండలానికి రాజవుతారా అని మండిపడ్డారు."మనల్ని దెబ్బ తీయడానికి పన్నాగాలు పన్నుతున్నారు. ఇది రేవంత్ రెడ్డిని దెబ్బతీయడం కాదు.. కొడంగల్ అభివృద్ధిని దెబ్బతీయడం. నేను ఎక్కడున్నా నా గుండె చప్పుడు కొడంగల్ మాత్రమే. కొడంగల్‌ను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం. నాతో కొట్లాడే హక్కు మీకుంది. పట్టు పట్టి పని చేయించుకునే అధికారం మీకుంది. రాష్ట్రానికే నాయకత్వం వహించే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కొడంగల్ నుంచి 50వేల మెజారిటీ అందించాలి. కొడంగల్ పై జరిగే కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలి." అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ను 14 సీట్లలో గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందుకు తగ్గట్టుగానే వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు, శ్రేణులకు కీలక సూచనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటుపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ మహబూబ్‌నగర్ పరిధిలోనే ఉండటంతో.. కొడంగల్‌లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ తీసుకురావడంపై దృష్టి సారించారు. సోమవారం (ఏప్రిల్ 8) మండలాలవారీగా కాంగ్రెస్ నేతలతో సమీక్ష నిర్వహిస్తున్నారు. నేతలకు, కార్యకర్తలకు ఎన్నికల్లో అనుచరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ తరపున మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఇక బీజేపీ తరపున మాజీమంత్రి డీకే అరుణ బరిలో ఉన్నారు. కచ్చితంగా ఈసారి ఎంపీగా గెలవాలని భావిస్తున్న డీకే అరుణ.. ఇందుకోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డి మరోసారి ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు. మూడు పార్టీలకు మహబూబ్‌నగర్‌లో పట్టు ఉండటంతో.. ఇక్కడ త్రిముఖ పోటీ ఉండొచ్చనే ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో కాంగ్రెస్ భారీ మెజార్టీ సాధించడంపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి పెట్టారు.



# ప్రజాభవన్ వద్ద జరిగిన కారు ప్రమాదం కేసు

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడి అరెస్ట్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

: ప్రజాభవన్ వద్ద జరిగిన కారు ప్రమాదం కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రజాభవన్ వద్ద జరిగిన ప్రమాదం తర్వాత షకీల్ కుమారుడు రహేల్ దుబాయ్ పారిపోయాడు. దీంతో ఆయనపై లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. ఇన్ని రోజుల తర్వాత దుబాయ్ నుంచి వచ్చిన రహేల్‌ను పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్టు చేశారు.గతేడాది డిసెంబర్ 23 అర్ధరాత్రిలో ప్రజాభవన్ వద్ద ప్రమాదం జరిగింది. బీఎండబ్ల్యూ కారుతో వచ్చిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడు రహేల్ బారికేడ్లను తొక్కుకుంటూ వెళ్లిపోయాడు. కేసు నుంచి తప్పించుకోవడానికి తన స్థానంలో వేరే డ్రైవర్‌ను కూర్చోబెట్టాడు. కేసు రిజిస్టర్ చేసిన తర్వాత విచారిస్తే అసలు విషయం వెలుగులోకి వచ్చింది. స్థానికులను విచారించిన పోలీసులు సిసిటీవీ ఫుటేజ్ పరిశీలించారు. అనంతరం డ్రైవింగ్ చేసింది రహేల్ అని నిర్ధారించారు. అప్పటికే డ్రైవింగ్ సీటులో ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసి పరీక్షలు చేశారు. కారు బీభత్సం సృష్టించిన తర్వాత అందులో ఓ వ్యక్తి పరారైనట్టు గుర్తించారు. ఈ ఎపిసోడ్‌లో పోలీసులతో ఎమ్మెల్యే అనుచరులు కుమ్మక్కై. రహేల్‌ను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపణలు వచ్చాయి. ఆ దిశగా పోలీసులు కేసు విచారిస్తే... సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతను దుబాయ్ పారిపోయినట్టు గుర్తించారు. దీంతో పోలీసులు ఆయనపై లుక్‌అవుట్ నోటీసులు ఇష్యూ చేశారు. దీనిపై రహేల్ తరఫున న్యాయవాదులు కోర్టును సైతం ఆశ్రయించినా వారికి ఊరట లభించలేదు. ప్రమాదం జరిగిన తర్వాత రహేల్‌ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అయితే అక్కడకు షకీల్ అనుచరులు వచ్చి అతన్ని తీసుకెళ్లిపోయారు. ఈ కేసు దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించాలని పోలీసులపై కూడా చర్యలు తీసుకుంది ప్రభుత్వం. పంజాగుట్ట సీఐని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

# కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు

## చెరో 3 సీట్లలో కాంగ్రెస్ పొత్తుకు సిద్ధం.

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

జమ్మూకశ్మీర్ లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరింది. సీట్ల పంపకాలు ఖరారైనట్టు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోమవారంనాడు ప్రకటించారు. పొత్తులో భాగంగా జమ్మూకశ్మీర్, లడఖ్‌లో చెరో 3 సీట్లలో ఎన్‌సీ, కాంగ్రెస్ పోటీ చేయనున్నట్టు తెలిపారు. ఉదంపూర్, జమ్మూ, లధక్ సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తారని, అనంతనాగ్, శ్రీనగర్, బారాముల్లాలో నేషనల్ కాన్ఫరెన్స్ పోటీ చేస్తుందని ఒమర్ ప్రకటించారు. తాము కలిసికట్టుగా 6 సీట్లు గెలుచుకునేందుకు పనిచేస్తామని చెప్పారు. పీడీపీకి సీట్ల షేరింగ్ విషయంలో దూరంగా జరగడంపై అడిగిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, గరిష్టంగా 6 సీట్లు మాత్రమే ఉన్న రాష్ట్రంలో కానీ ప్రాంతంలో కానీ ఇచ్చిపుచ్చుకునేందుకు అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. అందులోనూ 3 సీట్లు ఎన్‌సీకే ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్, ఎన్‌సీ చెరో 3 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పటికీ, అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరి ఆప్షన్లు వారికి ఉంటాయని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా పోరాటానికి 27కు పైగా పార్టీలతో ఏర్పడిన 'ఇండియా' కూటమిలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ భాగస్వాములుగా ఉన్నాయి.

# విపక్షాలను జైల్లో పెట్టడమే మోడీ గ్యారెంటీ

## ఎన్నికల ప్రచారంలో మమతా బెనర్జీ చురకలు

**కోల్‌కతా,అక్షిత ప్రతినిధి :**

ప్రధాని మోదీ చెబుతున్న 'మోదీ కా గ్యారంటీ' అంటే ప్రతిపక్ష నేతలను జైల్లో వేయడమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఘాటు విమర్శలు చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె జలపాయిగురిలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మోదీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. సార్వత్రిక ఫలితాలు వెలువడే జూన్ 4లోపే ప్రతిపక్షాలన్నింటినీ బీజేపీ జైల్లో వేయిస్తుందని అన్నారు. 'మోదీ గ్యారెంటీ ఏంటి? జూన్ తర్వాత అందరినీ జైల్లో పెడతారా. ఇదేనా ప్రధాని భాష? జూన్‌లో ఎన్నికలు ముగిశాక ప్రతిపక్షాలను ఎందుకు అరెస్టు చేస్తారు. హిందుస్థాన్‌ని జైలులా మార్చేశారు. ఓ జేబులో ఎన్‌ఐఏ, మరో జేబులో ఉన్న సీబీఐ, ఈడీ, ఐటీవంటి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలపైకి ఉసిగొల్పు తున్నారు. ఐటీ, ఈడీ సంస్థలు బీజేపీకి నిధులు సేకరించే వ్యవస్థలు. బీజేపీ రాజకీయ లక్ష్యాల కోసం దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతోంది. టీఎంసీ కార్యకర్తలను జైల్లో ఉంచారు. ఎన్నికల తరువాత బీజేపీ నేతలను జైల్లో పెడతామని చెబితే ఎలా ఉంటుంది. కానీ అలా మాట్లాడటం ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదు' అని దీదీ కామెంట్స్ చేశారు. బెంగాల్‌లో 2019 ఎన్నికల్లో 42 లోక్‌సభ స్థానాలకుగానూ 18 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. తృణమూల్ 22 స్థానాల్లో గెలుపొందింది. అయితే 2021 రాష్ట్ర ఎన్నికలలో తృణమూల్ ఘన విజయం సాధించింది. ఈ మధ్య కాలంలో బెంగాల్ లో సంచలనం సృష్టించిన సందేశ్‌ఖాలీ వివాదం టీఎంసీని ఇరుకున పెట్టింది. ప్రధాన ప్రతిపక్షం బీజేపీ ఈ అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంది. దీంతోపాటు టీఎంసీ సుదీర్ఘ కాలం అధికారంలో ఉండటంతో సాధారణంగా ప్రజా వ్యతిరేకత ఉంటుందని.. అది తమకు అనుకూలిస్తుందని భావిస్తోంది.



# అల్లా దీవెనలు అందరిపై ఉండాలి

## నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

### మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్

**కోదాడ అక్షిత ప్రతినిధి**





కోదాడ నియోజకవర్గ ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షల అని సోమవారం ఒక ప్రకటనలో వారు తెలిపారు. తీపి, చేదులను కలుపుతూ కొత్త సంవత్సరంలోకి అడిగిడుతున్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో తమ జీవితాలను ఆనందంగా గడపాలని వారు కోరారు. ఈ ఉగాది.. రైతులకు, ప్రజలకు వ్యాపార అన్ని రంగాల్లో శుభాలు కలగాలని అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో ఉగాది పండుగను జరుపుకోవాలని కోరారు.

## ఇఫ్తార్ విందు కు హాజరైన ఎమ్మెల్యే



**అక్షితన్యూస్ ఘట్కేసర్ సోమవారం 8**

ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని జామియా మసీద్ ఇఫ్తార్ విందుకు సోమవారం హాజరైన మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఫిర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సెక్రటరీ కొండల్ రెడ్డి,కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, బిక్షపతి, శ్రీనివాస్, సీనియర్ నేతలు, మైనారిటీ నేతలు, ముస్లిం మత పెద్దల పాల్గొన్నారు...

## తెలంగాణ రాష్ట్ర,ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలందరికీ ఉగాది పండుగా శుభాకాంక్షలు..మంత్రి కోమటిరెడ్డి



**నల్గొండ అక్షిత బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలందరికీ రోడ్లు,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలి గారు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు..శ్రీ క్రోధి నామ సంవత్సరం తెలంగాణ,ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలు కలగజేయాలని,రైతులకు మేలు జరగాలని.ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా పడి..రైతులంతా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతునికి ప్రార్థిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు..

## తెలుగు ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ అక్షిత బ్యూరో**

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ ను పురస్కరించుకొని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది ఆగమనంతో కాలం శిశిర రుతువును వీడి, వసంత రుతువులోకి ప్రవేశించినట్లుగానే, తెలంగాణ రాష్ట్రం నియంతృత్వ పాలన నుంచి సంక్షేమ పాలనలోకి అడుగిడిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి అడుగు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేస్తూ, సంక్షేమరాజ్యాన్ని స్థాపించే దిశగా సాగుతుందని అన్నారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తూ ప్రజలంతా ఉగాది పండుగకు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సకల సంపదలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు.



## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి







**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళీ ఫంక్షన్ హాల్ లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడే అల్లా బోధనలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు అన్నారు. అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమైనవన్న ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సమాజం బాగుండాలని ప్రకృతి కరణించాలని ముస్లిం సోదరులు చేస్తున్న కటోర ఉపవాస దీక్షలు విజయవంత కావాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పెద్దదిగా భావించే రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా కలిసిమెలసి జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మున్సిపల్ కౌన్సిలర్ తహెర్ పాషా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రియాజుద్దీన్, టిఆర్ఎస్ నాయకులు సోమ గాని లక్ష్మణ్ నాయుడు, సిరాజ్, సయ్యద్ సలీం, కరాటే సయ్యద్, గౌస్ మహమ్మద్, మోహిన్ ఉద్దీన్, కాంట్రాక్టర్ జలీల్ పాషా, ఎస్.కె రఫీ, ముస్లిం మత పెద్దలు, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నజర్ మైబు అలీ షా దర్గా లో ఇఫ్తార్ విందు..





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ పరిధిలోని గండి మైసమ్మ నజర్ మైబుష్ అలీషా దర్గాలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి అనంతరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఘనంగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ జాంగిర్ మాజీ జడ్పిటిసి వైస్ చైర్మన్ బొంగునూరు ప్రభాకర్ రెడ్డి మండల నాయకులు బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి దుండిగల్ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి సీనియర్ మండల నాయకులు మైనార్టీ నాయకులు దర్గా హజ్రత్. సంఖ్యలో పాల్గొన్నారు..

## ప్రాంగణ నియామకాలకు 41మంది విద్యార్థినిలు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

స్థానిక మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం హైదరబాద్ కు చెందిన జన్ టెక్నాలజీస్ లిమిటెడ్ సాఫ్ట్వేర్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. కంపెనీ హెచ్ఆర్ రిక్రూటర్ మంగులాల్ ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 41 మంది మీనా మహిళ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు ఉద్యోగ ప్రక్రియకు ఎంపికైనట్లు తెలిపారు. కళాశాల డైరెక్టర్ షహలా బతుల్ ఎంపికైన విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఉద్యోగ కల్పన ధ్యేయంగా రానున్న రోజుల్లో మరిన్ని ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలు కళాశాలకు తీసుకొని వచ్చిన అందరికీ సువర్ణవకాశం కల్పిస్తుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎండి మహముద్ అలీ ఎంపికైన వారిని అభినంధన సందేశం పంపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత , వైస్ ప్రిన్సిపాల్ వాణి, టాస్క్ కోఆర్డినేటర్ ఫయాజ్, రమేష్ , మహేశ్ , పూజా, భారతి, కరుణాకర్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కోదూరు శివకుమార్...

జనగామ, అక్షిత ప్రతినిధి:



గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న కోదూరు శివకుమార్ మరో కుటుంబానికి అండగా నిలిచారు జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కుచన సిద్ధమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించినారు, ఈ సందర్భంగా కుందారపు యాదగిరి ఏనుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాటల్లో కాదు.. చేతల్లో చేసి చూపిస్తాం

**యువనేత, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించండి**

**నకిరేకల్ నుంచి మెజార్టీ సాధించాలి**

**బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ఉండాలి**

**పాదయాత్రతో ప్రజల కష్టాలు చూసిన వ్యక్తి రాహుల్ గాంధీ**

**ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా..**

**ఎంపీపీ అభినందన సభలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**







బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కేంద్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని,భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. సోమవారం నాడు ఎంపిపిగా ప్రమాణ స్వీకారం చేసిన పూస బాలమణి అభినందన సభ రామన్నపేట మండల కేంద్రంలోని జేపీ గార్డెన్లో జరిగిన వేడుకలో ఎమ్మెల్యే వీరేశం పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ప్రసంగించారు. పార్లమెంటు ఎన్నికలకు ముందే బిఆర్ఎస్ నాయకులు పారిపోయారని అన్నారు.బిఆర్ఎస్ ఎనిమిది లక్షల కోట్లు అప్పు చేసిందని,బిజెపి,బీఆర్ఎస్ లు లోపాయి కార ఒప్పందంతో పనిచేస్తున్నాయని ఈ ఎన్నికల్లో ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు.రాజీవ్ గాంధీ అమరుడైన తర్వాత సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఏ పదవి చేపట్టలేదని దేశ హితం కోసం అహొరాత్రులు శ్రమించారని ఆయన అన్నారు.వేలాది కిలోమీటర్లు పాదయాత్ర చేసి అందరి కష్టాలు చూసిన వ్యక్తి రాహుల్ గాంధీ అని,దేశ ప్రజల సమస్యలు తీరాలంటే,బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత తనదని, ఆపద వచ్చిందంటే అర్ధరాత్రి అయినా తన తలుపు తట్టొచ్చని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా 6 గ్యారంటీల్లో 05 గ్యార్యంటీలను ఇప్పటికే అమలు చేశామని,మిగిలిన హామీలు కూడా త్వరలో అమలు చేస్తామని చెప్పారు.రేవంత్ రెడ్డి ఒక్క సునామీని సృష్టించారని,రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ కూడా సునామీనీ సృష్టిస్తాడని అన్నారు.ధర్మారెడ్డి కాల్వపనులు పూర్తి చేసి త్వరలో నీళ్ళు తెచ్చి చెరువులు నింపుతామన్నారు.ఎంపీపీ గ్రామాలలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూసబాలమణీ బాల నర్సింహా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎంపీటీసీలు ఎండి రేహాన్ , వనం హర్షిని చంద్రశేఖర్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గోగు పద్మ సత్తయ్య ,మాదూరి జ్యోతి రామచంద్రన్ , ఏనుగు పుష్పలత, నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, కునూరి సాయికుమార్ గౌడ్, పూస బాలకృషన్, గుత్తా నర్సింహారెడ్డి, బత్తుల కృష్ణ, గంగుల కృష్ణారెడ్డి, మేడి రవిచంద్ర, వనం చంద్రశేఖర్, ఎండి జెమురుద్దీన్, పున్న రమేష్ ,కోండ బుచ్చిబాబు గౌడ్,నల్ల వెంకటరెడ్డి, ఎర్ర శేఖర్, నోముల ప్రవీణ్, ఎండి అక్రమ్, కక్కిరేణి విజయ్, కొండ శేఖర్ గౌడ్, నాజర్ ,తదితరులు పాల్గొన్నారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com



## ఎమోషనల్ థ్రిల్లర్

వరలక్ష్మీ శరత్‌కుమార్ ప్రధానపాత్రలో నటించిన పాన్ ఇండియా చిత్రం 'శబరి'. అనిల్ కాట్జ్ దర్శకుడు. మహేంద్రనాథ్ కూండ్ల నిర్మాత. మే 3న సినిమా విడుదల కానుంది. 'ఇదో స్ట్రాంగ్ ఎమోషనల్ థ్రిల్లర్. కథ, కథనాలు కొత్తగా ఇన్నోవేటివ్‌గా ఉంటాయి. వరలక్ష్మీశరత్‌కుమార్ కెరీర్‌లోనే భిన్నమైన సినిమా అని చెప్పొచ్చు. ఇందులో ఆమె నటన అద్భుతం అనిపిస్తుంది. తమిళ వెర్షన్ ఫస్ట్‌కాపీ చూశాం. చాలా బావుంది. తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు సైతం పూర్తయ్యాయి. అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చే ఈ సినిమాను మే 3న విడుదల చేయనున్నాం' అని నిర్మాత చెప్పారు. గణేశ్ వెంకట్రామన్, శశాంక్, మైమ్ గోపి, సునయన, రాజశ్రీ నాయర్, మధునందన్,






## మహిళారైతు గంగమ్మ

కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో జరిగిన యధార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'తంగలాన్'. చియాన్ విక్రమ్ కథానాయకుడిగా రూపొందుతోన్న ప్రతిష్టాత్మమైన పాన్ ఇండియా సినిమా ఇది. పా.రంజిత్ దర్శకుడు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ కథానాయికలు.

## సారంగదరియా సంగీతం

రాజా రవీంద్ర ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'సారంగదరియా'. పద్మారావు అబ్బిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మాతలు. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ చిత్రంలోని 'అందుకోవా..' అంటూ సాగే గీతాన్ని నటుడు నవీన్‌చంద్ర విడుదల చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. రాంబాబు గోశాల రాసిన ఈ గీతాన్ని ఎం.ఎబెనెజర్ పాల్ స్వరపరచగా, విఖ్యాత గాయని కె.ఎస్.చిత్ర ఆలపించారు. లక్ష్యసాధన విషయంలో స్ఫూర్తి నింపేలా ఈ గీతం సాగుతుందని మేకర్స్ తెలిపారు. మధ్యతరగతి కుటుంబాల సంఘర్షణల నేపథ్యంలో కథ నడుస్తుందని, ప్రేమ, కుటుంబ భావోద్వేగాలు ఇలా అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయని దర్శకుడు తెలిపారు. శ్రీకాంత్ అయ్యంగార్, శివ చందు, యశస్విని, మొయిన్, మోహిత్, నీల ప్రియా, కాదంబరి కిరణ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మాటలు: వినయ్ కొట్టి, కెమెరా: సిద్ధార్థ స్వయంభు.





రెడ్ సారీ లో నిషా ఎక్కిస్తున్న నేహా శెట్టి

# కళాభారతికి కేసీఆర్ పేరు తొలగింపు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :




మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపులోని కెసిఆర్ కళాభారతి మినీ రవీంద్రభారతి ఆడిటోరియమ్ ముందున్న పేరులో కెసిఆర్ పేరుపై అధికారులు వైట్ పేపర్ అంటించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడిగించినారు. అదేవిధంగా ఫ్లెక్సీలు, పోస్టర్లు తొలగించారు, గోడలపై రాతలు చేరిపి వేశారు. అయితే ఇటీవల కాంగ్రెస్ నాయకులు మినీ రవీంద్ర భారతికి కెసిఆర్ పేరు తొలగించాలని మిర్యాలగూడ ఆర్డీఓ, ఎఆర్ఓ జి. శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందజేశారు. అప్పుడు వారు దృష్టి పెట్టి మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ కు వ్యతిరేకంగా ఉందని పేరు తొలగించాలని మునిసిపల్ అధికారులను ఆదేశించడంతో తొలగిచడం సునాయాసం కాకపోవడంతో పేరు మీద వైట్ ప్లాస్టిక్ పేపర్ అతికించారు. మినీరవీంద్రభారతి నిర్మాణంలో అప్పటి కేంద్ర మంత్రి కీశే. జైపాల్ రెడ్డి, అప్పటి కాంగ్రెస్ ఎంపీ జిసుఖేందర్ రెడ్డి ఎంపీలాడ్స్ తో నిర్మించిన ఆడి టోరియమ్ కీలకంగా కాంగ్రెస్ ప్రభుత్వ చొరవ ఉందని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అంతంత మాత్రమేనని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రంగులు వేసి తాము నర్మించామని బిల్డప్ ఇస్తున్నారని ఏద్దేవా చేశారు. శాశ్వతంగానే కెసిఆర్ పేరు తొలగించాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## రామన్నపేట ఎంపీపీగా పూస బాలమణి





నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పూస బాలమణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నూతనంగా ఎంపిపిని ఎన్నుకోవడానికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే కూడా హాజరయ్యారు.ఇటీవల ఎంపిపి కన్నెబోయిన జ్యోతి కొన్ని కారణాల వల్ల ఎంపిపి పదవికి రాజీనామా చేయడంతో వైస్ చైర్మన్ నాగటి ఉపేందర్ ఇంచార్జ్ ఎంపిపి గా బాధ్యతలు నిర్వహించారు.తుమ్మలగూడెం ఎంపిటిసి పూస బాలమణి ఎంపిపి గా ఎన్నికయ్యారు.మండలంలో 15 ఎంపిటిసి స్థానాలు కలవు.ఇందులో కాంగ్రెస్ పార్టీ 7, సిపిఐ(ఎం)3, బిఆర్ఎస్ 5 స్థానాలు ఉన్నాయి.సిపిఐ(ఎం) సభ్యులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు.దీనితో ఎంపిపి ఎన్నక ఏకగ్రీవమైంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని తెలిపారు.పూస బాలమణి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో తీర్చడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ఎంపిపి ని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, ఎంపిడిఓ భూక్య యాకూబ్ నాయక్, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, ఎంపిటిసి సభ్యులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, వనం హర్షిని,మాడూరి జ్యోతి,ఎండి రేహాన్,బడుగు రమేష్,గోగు పద్మ,ఎర్రోళ్ల లక్ష్మమ్మ,ఏనుగు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలన.. ఎంపిడిఓ శర్మ





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు ప్రతి ఒక్కరికి ప్రతిరోజు 300 రూపాయలు వేతనం రావాలంటే రెండు మీటర్ల పొడవు రెండు మీటర్ల వెడల్పు 0.43 మీటర్ల లోతు పూడిక తీయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ ఎం. శేషగిరి శర్మ కోరారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని సుబ్బారెడ్డిగూడెం, ఆలగడప చెరువులలో పూడిక తీస్తున్న పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం ఆరు గంటలకు పనికి రావాలని కోరారు. ఎండ దెబ్బకు గురికాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీటిలో కలుపుకొని తాగవలెనని కూలీలకు సూచించారు.ఆలగడప ఎంఐ ట్యాంక్ చెరువు పూడిక తీత పనులను పరిశీలించారు. ఆయన వెంట ఏపీఓ కళావతి, ఇసి పురుషోత్తం టెక్నికల్ అసిస్టెంట్ సౌజన్య టెక్నికల్ అసిస్టెంట్ రాజ్యలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## జనసేన కోసం నేను సైతం: చిరు 5కోట్లు



అక్షిత ప్రతినిధి :

జనసేన పార్టీ కోసం మెగాస్టార్ చిరంజీవి రూ.5 కోట్లు విరాళం ఇచ్చిన తర్వాత ఆసక్తికర ట్వీట్ చేశారు. "అందరూ అధికారంలోకి వచ్చాక సాయం చేస్తాం అంటారు. అధికారం లేకపోయినా, తన సంపాదనను రైతు కూలీల కోసం పవన్ కళ్యాణ్ వినియోగించటం నాకు సంతోషాన్ని కలిగించింది. తమ్ముడు పవన్ లక్ష్యానికి కొంతైనా ఉపయోగపడుతుందని నేను సైతం జనసేనకు విరాళాన్ని అందించాను" అని పేర్కొన్నారు.

## కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ..గడ్డం వేణుగోపాల్ రెడ్డి

అక్షిత న్యూస్ మాడ్గులపల్లి:

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి అధ్వర్యంలో సోమవారం తోపుచర్ల గ్రామంలోని మస్జీద్ ఎ ఆఖ్సా లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ హిందూ ముస్లింల నడుమ ఐక్యతకు స్నేహభావానికి ప్రతీక ఇఫ్తార్అన్నారు. ప్రజలందరి పై అల్లా అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, సమాజమంతా సుఖశాంతులతో ఆనందంగా గడపాలని కోరుకుంటూ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పుల్లెంల సైదులు, మాజీ సర్పంచ్ లు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మంగ యాదగిరి, బట్టు మాధవరెడ్డి,గడ్డం పురుషోత్తం రెడ్డి, గమిని నిరంజన్,ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, కట్టా శ్రీనివాస్ రెడ్డి,వల్లపుదాసు అశోక్, యేసు, మంగ ఆంజనేయులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## ఇంకుడు గుంతలు తప్పని సరి ..మునిసిపల్ కమీషనర్ యూసుఫ్



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :


భవనాల నిర్మాణల అనుమతికై దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా ఇంకుడుగుంతలు నిర్మిస్తే అనుమతి ఇస్తామని మునిసిపల్ కమీషనర్ ఎండి యూసుఫ్ తెలిపారు. సోమవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ప్లానర్స్ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుళ అంతస్థుల భవనాలు, అపార్ట్మెంట్లు, వెంచర్ల ప్లాన్ లో ఇంకుడు గుంతలు పొందు పర్చాలని, నిర్మాణం చేస్తామని హామీ ఉండాలని ఆయన కోరారు. అనావృష్టి ఉన్న లేకున్నా తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించాలని కోరారు. అదేవిధంగా భవన నిర్మాణల కోసం వచ్చే వారికి నిర్మాణాలుంటే అస్థిపన్ను ముందస్తు చెల్లెస్తే 5 శాతం రాయితీ ఉందని తెలియ జేయాలని కోరారు. సమావేశంలో టీపిఓ సోమయ్య, రెవెన్యూ ఆఫీసర్ టీ. కళ్యాణిలున్నారు.







## పశు పక్షాదుల దాహార్తికి నీరు



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

తీవ్ర ఎండలలో నీటి కోసం అల్లాడుతున్న పశు, పక్షాదుల దాహార్తి తీర్చే పనులను మిర్యాలగూడ మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ శ్రీకారం చుట్టారు. మునిసిపల్ పార్కులలో, పాఠశాలల్లో, ఓపెన్ జిమ్ ల వద్ద, మైదానంలో చిన్న కుండీలలో మునిసిపల్ సిబ్బందితో నీటీని నింపారు. ఈ పనుల కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పశువులు, పక్షుల కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా తమ ఇళ్లలో నీటి కుండీలను ఏర్పాటు చేసి వాటి ప్రాణాలు కాపాడాలని మునిసిపల్ కమీషనర్ సలహా ఇచ్చారు. మునిసిపల్ కార్యాలయం దారిలో క్రోటోన్ మొక్కలు ఎండి పోకుండా నీరు పాయాలని సిబ్బందిని ఆదేశించారు.

## తెలుగు ప్రజలకు శ్రీ క్రోది" నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు

కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ అక్షిత ప్రతినిధి



సర్వమత సమ్మేళనానికి ప్రత్యేక ఉగాది పచ్చడి అని కోదాడ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. కోదాడ నియోజకవర్గ ప్రజలకు ఉగాది శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కష్టసుఖాలు కలిసిపోయినట్లుగా తీపి, చేదులను కలుపుతూ కొత్త సంవత్సరంలోకి అడిగిడుతున్న ప్రజలందరూ ఆనందమయ జీవితం గడపాలని కోరారు.వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది.. రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చనున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీ క్రోది నామ సంవత్సరంలో ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో ఉగాది పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## తెలుగు ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

తెలుగు నూతన సంవత్సరాది శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు.ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షఢ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ క్రోది న అంత శోభయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు.



ఉగాది శుభాకాంక్షలు



శ్రీ ఏలూరి శ్రీనివాసరావు
రాష్ట్ర అధ్యక్షులు
తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ



కస్తాల సత్యనారాయణ
జిల్లా అధ్యక్షులు
తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, ఖమ్మం



మోదుగు వేలాద్రి
జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, ఖమ్మం

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 9 ఏప్రిల్ 2024
పేజీలు : 8



## ధాన్యం ప్రక్రియ వేగవంతం చేయాలి



వార్త 8లో

# దివ్యాంగులకు హోం ఓటింగ్

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన




వార్త 2లో



## కొమ్మూరి ని కలిసిన చేర్యాల ప్రాంత న్యాయవాదులు

వార్త 8లో



## ఆర్థిక సాయం అందజేత

వార్త 8లో

## విస్డం పాఠశాలలో ఉగాది వేడుకలు



**రాయపర్తి(పర్వతగిరి) అక్షిత ప్రతినిధి :**

పర్వతగిరి మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో సోమవారం శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన తెలుగు సంవత్సరానికి సాంప్రదాయ సిద్ధంగా విద్యార్థులు స్వాగతం పలికారు. పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించి సాంప్రదాయ దుస్తులలో చిన్నారులు కనువిందు చేశారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని విద్యార్థులు ఆరగి ంచి తెలుగు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరాదిలో ప్రతి ఒక్కరిలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన ఉగాది పర్వదినం ప్రతి ఒక్కరిలో సాంప్రదాయ వెలుగులు నింపు తుందన్నారు. మన తెలుగు సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.



వార్త 2లో

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## శ్రీ క్రోధి'లో అన్నిరంగాల్లో శుభాలు కలగాలి..

### తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాజీ మంత్రి, శాసన సభ్యులు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

శ్రీ క్రోధనామ సంవత్సరంలో అందరికీ.. అన్నీ శుభాలు జరగాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆకాంక్షించారు.షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ క్రోధ నామసంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు వెల్లివిరియాలని ఆశించారు.తెలుగు నూతన సంవత్సరంలో సమృద్ధిగా వానలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.అలాగే సకల వృత్తులవారు ఆనందంగా ఉండాలని, పల్లెలు పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.





## పొల్ల అమావాస్య పురస్కరించుకుని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

వార్త 8లో

# దివ్యాంగులకు హోం ఓటింగ్

## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

85 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం హోమ్ ఓటింగ్ విధానం కల్పించినట్లుగానే, పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ సదు పాయాన్ని కల్పించిందని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. పోలింగ్ కేంద్రానికి రాలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు సాక్ష్యం యాప్ ద్వారా, అలాగే ఫారం 12-డి లో హోమ్ ఓటింగ్ కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మంది రంలో దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ లకు ఉద్దేశించి " ఓటు హక్కు ప్రాధాన్యత పై" ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 45 శాతానికి మించి వికలత్వం ఉన్న దివ్యాంగులు పోలింగ్ కేంద్రానికి రాలేని పరిస్థితులలో హోమ్ ఓటింగ్ విధానానికి సాక్ష్యం యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుని,అలాగే ఫారం 12-డి లో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల ఒదరూ ఎన్నికలలో ఓటు వేసి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఓటు వేయడంతో పాటు, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా చైతన్యం చేయాలని అన్నారు. ట్రాన్స్‌జెండర్లు ఓటు వేయడమే కాకుండా, ఓటింగ్ పై అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. ఓటు అవగాహన పై ర్యాలీలు తీయాలని సూచించారు. ట్రాన్స్ జెండర్స్ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 45 శాతం కంటే ఎక్కువ వికలత్వం ఉన్న పోలింగ్ కేంద్రానికి రాలేని స్థితిలో ఉన్న వారికి మాత్రమే హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. తక్కిన దివ్యాంగులు అందరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.దివ్యాంగులకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వీల్ చైర్ల ఏర్పాటు, ఓటు వేయడానికి అనుకూలంగా ర్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దివ్యాంగులను చైతన్యం చేయడానికి నియోజకవర్గానికి ఒకటి చొప్పున దివ్యాంగులకై ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నా మని, ఈ పోలింగ్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది సైతం దివ్యాంగులే ఉంటారని అన్నారు. జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఐసిడిఎస్ పిడి సక్కుబాయి, ట్రాన్స్ జెండర్స్ నాయకురాలు నందిని పాల్గొన్నారు.

# నూతన పంచాంగాన్ని ఆవిష్కరించిన డా,,కూరెళ్ళ...

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

శ్రీ క్రోది నామ సంవత్సర జ్ఞాన గౌరీ పంచాంగము పద్మ శ్రీ డా,,కూరెళ్ళ విఠలాచార్య ఆచార్య కూరెళ్ల గ్రంధాలయం లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చిన్న నారాయణపురం వారు నిర్వహించారు.పంచాంగ కర్త బ్రహ్మ శ్రీ బెతోజు సత్యనారాయణ శాస్త్రి శ్రీ క్రొది నామ సంవత్సర సందర్భంగా శుభాశీస్సులు అందజేశారు.నిర్వాహకులు అవిష్కర్త డా,, కూరేళ్ళ వారిని మరియు




పంచాంగ కర్తను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,వివిధ గ్రామాల పురోహితులు పాల్గొన్నారు..

# తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## - జిల్లా తాగునీటి సరఫరా అధికారిని అనిత రామచంద్రన్



**యాదాద్రి భువనగిరి జిల్లా అక్షిత బ్యూరో**

యాదాద్రి జిల్లాలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి తాగు నీరు అందించాలని యదాద్రి భువనగిరి జిల్లా తాగు నీటి సరఫరా ప్రత్యేక అధికారిణి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి అనితా రామచంద్రన్ ఆదేశించారు.సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో గ్రామాలు,మున్సిపాలిటీలలో తాగు నీటి సరఫరాపై మిషన్ భగీరథ, మున్సిపల్, ఇంజనీరింగ్, ఎంపీడీవో అధికారులతో మండలాలు, మున్సిపాలిటీల వారీగా సమీక్షించారు. అన్ని గ్రామాల్లో, వార్డులలో రోజు వారీగా తాగునీరు సరఫరా వివరాలు అడిగి తెలుసుకున్నారు.వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి ఇంటికి తాగునీరు వెళ్లాలని, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి తాగునీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.రాబోయే రోజులలో ఎక్కడైనా తాగు నీటి సమస్య ఉత్పన్నమైతే తక్షణమే చక్కదిద్దేందుకు యాక్షన్ ప్లానుతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ముఖ్యంగా అన్ని తాగు నీటి వనరులను శుభ్రం చేయించడంతోపాటు, తప్పనిసరిగా ప్రతినెల 1, 11, 21 తేదీలలో ట్యాంకులను శుభ్రం చేయాలని, ప్రతి రోజు క్లోరినేషన్. చేపట్టాలని తెలిపారు. ఎక్కడైనా ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నట్లు ఉంటే శు భ్రంగా ఉన్న వాటిని వినియోగించాలని ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పురోగతిలో ఉన్న తాగునీటి పనులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, గ్రామాల వారిగా పనులను సమీక్షించాలని అన్నారు. తాగునీటి అవసరాలకు ఎస్ డి ఎఫ్ నిధులు, డిపార్టుమెంటు, గ్రామ పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల అభివృద్ధి అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలను వార్డులను ప్రతిరోజు పరిశీలించాలని, ముందస్తు ఏర్పాట్లలో భాగంగా అవసరమైన చోట ట్యాంకర్లను, ప్రైవేటు బోర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వచ్చే రెండు నెలలు జాగ్రత్తగా ఉండాలని, ప్రజలకు తాగునీరు అందించడం మొదటి ప్రాధాన్యతగా అధికారులందరూ సమిష్టిగా పనిచేసి తాగునీటి సమస్యలను అధిగమించాలని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని సూచించారు.

### జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సమీక్షించిన అనితా రామచంద్రన్

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పని కల్పించాలని, కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని, వేసవి దృష్ట్యా పనుల వద్ద కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీటి వసతి, నీడ వసతి కల్పించాలని, క్షేత్రస్థాయిలో పంచాయితీ సెక్రటరీలు పర్యవేక్షించాలని ఆదేశించారు. పని అయిన వాటికి మస్టర్స్ అప్లోడ్ త్వరగా చేయాలని, గ్రామాల అవసరాలను బట్టి పనులను గుర్తించాలని, ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని, పనులలో ఎలాంటి అలసత్వం వహించవద్దని, డిమాండ్లో వున్న పనులను త్వరగా పూర్తి చేయాలని, కమ్యూనిటీ ఇంకుడు గంతలు, వాటర్ షెడ్స్, అవసరాలకు తగిన పనులను నిర్వహించాలని తెలిపారు. పనులలో తక్కువ ఫలితాలు వచ్చిన చోట ప్రత్యేక దృష్టి సారించాలని లక్ష్యాలను సాధించాలని, ఎంపిడిఓలు ఉపాధి హామో పనులకు ప్రోగ్రాం ఆఫీసర్లు అయినందున మానిటరింగ్ చేయాలని, ఎన్నికల దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పాటించాలని ఆదేశించారు.ముందుగా ఆమె యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.చెరువు పూడికతీత పనులు నిర్వహిస్తున్న కూలీలతో ఆమె మాట్లాడారు. వారికి అందుతున్న వేతన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూలీలకు సరైన వేతనాలు వచ్చేలా చూడాలని, వేసని దృష్ట్యా వారితో ఉదయమే పనులు చేపట్టాలని, పని ప్రదేశాలలో నీడ, మంచినీటి వసతి తప్పనిసరిగా ఉండాలని



అధికారులను ఆదేశించారు.

### జిల్లాలో త్రాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు ఏర్పాట్లతో యాక్షన్ ప్లాన్ ప్రకారం సిద్ధంగా ఉన్నాం

### - జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే

జిల్లాలో త్రాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు ఏర్పాట్లతో యాక్షన్ ప్లాన్ ప్రకారం సిద్ధంగా ఉన్నాం అని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అన్నారు.జిల్లాలో 421 గ్రామాలతో 726 హ్యాబిటేన్లు, 6 మున్సిపాలిటీలలో వేసవిలో మూడు సెగ్మెంట్ల ద్వారా ఆర్.డబ్ల్యూ.ఎస్. ద్వారా త్రాగునీటి సరఫరా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి సెగ్మెంట్ హైదరాబాదు మెట్రో వాటర్ సరఫరా క్రింద 525 ఆవాసాలు, ఆలేరు మున్సిపాలిటీలో 10, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 4, పోచంపల్లి మున్సిపాలిటీలో 4, మోత్కూరు మున్సిపాలిటీలో 2, భువనగిరి మున్సిపాలిటీలో 5 మెర్జ్ హ్యాబిటేషన్లు కవర్ అవుతున్నాయని, రెండవ సెగ్మెంట్ అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ క్రింద 133 గ్రామ ఆవాసాలు, 11 అర్బన్ ఆవాసాలు, చౌటుప్పల్ మున్సిపాలిటీ, పోచంపల్లి మున్సిపాలిటీలో 7 మెర్జ్ హ్యాబిటేషన్లు, నారాయణపూర్ మండలం కవర్ అవుతున్నాయని, మూడవ సెగ్మెంట్ క్రింద ఉదయసముద్రం ద్వారా 68 గ్రామాలు, మోత్కూర్ మున్సిపాలిటీలో 8 మెర్జ్ ఆవాసాలు కవర్ అవుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 2363 విద్యుత్ మోటార్లు పనిచేస్తున్నాయని, వీటిలో 15 బోరు మోటార్లు రిపేరులో వున్నాయని, వీటిని రెండు మూడు రోజుల్లో బాగుచేయించి వినియోగించడం జరుగుతుందని, 392 చేతి పంపులు ఉన్నాయని, వీటిలో 66 పంపులు రిపేరుకు వచ్చినందున మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. సమీక్షలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, మిషన్ భగీరథ సూపరింటెండింగ్ ఇంజనీరు కృష్ణయ్య, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, జిల్లా పంచాయితి అధికారి సునంద, మిషన్ భగీరథ డివిజనల్ ఇంజనీర్ కరుణాకర్, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగంగా పూర్తిచేయాలి...

## మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల పర్యవేక్షణ.... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని ఎంపీపీఎస్ (స్టేషన్) పాఠశాలలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా గుర్తించిన పనులను పరిశీలించారు. పాఠశాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, గేట్, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే ఈ పనులన్నీ 15 రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొమ్మల గ్రామ పంచాయతీ పరిధిలో గల మిషన్ భగీరథకు సంబంధించి ఎస్డీఎఫ్ కింద పైప్ లైన్ పనులను పరిశీలించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తాగునీరు ఇబ్బందులు లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా పంచాయతీ కార్యాలయంలో సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అలాగే సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీఈఓ రాము, రఘునాథపల్లి ఎంపిడిఓ శ్రీనివాస్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టులపై అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తులపైచట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి సిపిఐ మండల పార్టీ కార్యదర్శి సూదనబోయిన రమేష్ అధ్యక్షతన ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యదర్శి సూదనబోయిన రమేష్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పార్టీ పేరు చెప్పుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న చిట్టెంపహాడ్ గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు గిరి స్వామిని కార్యవర్గ బాధ్యతల నుండి తొలగించడం జరిగిందని మీడియా ముఖంగా వెల్లడించడంతో సోమవారం కొన్ని పత్రికలలో వార్తా ప్రచురించడం జరిగింది. వార్తను ప్రచురించినందుకుగాను గిరి స్వామి అతని సతీమణి మొగుదాల రమణ సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులలో జర్నలిస్టులను, మీడియా సంస్థలను కించపరిచే విధంగా పోస్టులు పెట్టి అసభ్య పదజాలంతో కులాల పేరుతో దూషిస్తూ ఇతర వ్యక్తులతో ఫోన్లో జర్నలిస్టుల మనోభావాలు దెబ్బ తినే విధంగా సంభాషించడం ద్వారా సిపిఐ మండల పార్టీ కార్యవర్గం ఆదేశానుసారము వార్త ప్రచురించడం తప్పు అనే విధంగా మాట్లాడిన వ్యక్తులపై స్థానిక నాంపల్లి పోలీస్ స్టేషన్ లో జర్నలిస్టులపై అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తులైన మొగుదాల రమణ భర్త గిరి స్వామి లపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలింక గురుపాదం మరియు జర్నలిస్టులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాంపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మన తెలంగాణ రిపోర్టర్ గాలేంక గురుపాదం, నాంపల్లి ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి సామాజిక తెలంగాణ రిపోర్టర్ ఊరుపాక వెంకటయ్య, జర్నలిస్టులు ప్రజాపక్షం రిపోర్టర్ కోట అయోధ్య, సత్య న్యూస్ రిపోర్టర్ గడ్డం వెంకటేశ్వర్లు, అక్షిత న్యూస్ రిపోర్టర్ పూదరి సైదులు, జనసముద్రం రిపోర్టర్ ముదిగొండ సైదులు, అక్షర న్యూస్ రిపోర్టర్ కాటిక సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ నియోజకవర్గం ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

## కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ నియోజకవర్గ ప్రజలకు ఉగాది పర్వదిన శు భాకాంక్షలు ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోదాడ శాసనసభ్యు రాలు ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు. కోదాడ నియోజకవర్గ ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షల అని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కష్టసుఖాలు కలిసిపోయినట్లుగా తీపి, చేదులను కలుపుతూ కొత్త సంవత్సరంలోకి అడిగిడుతున్న ప్రజలందరూ ఆనందమయ జీవితం గడపాలని కోరారు. ఈ ఉగాది.. రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలు కలగాలని అన్నారు.. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో ఉగాది పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.





# నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు ఎమ్మెల్యే...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ లోని సోమవారం ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ని కలిసి శుభకార్యాలకు ఆహ్వానించగా పలువురు ప్రజలు సమస్యలను విన్నవించుకున్నారు. దీనికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద సానుకూలంగా స్పందించారు...



# భువనగిరి కోటపై ఎగిరేది బిజెపి జెండానే







**- ప్రజలు తనను మరో సారి ఆశీర్వదించాలి**

**- అటు దేశం ఇటు రాష్ట్రం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మరోసారి ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడాలి**

**- ఖాళీ బిందెలు కావాలంటే కాంగ్రెస్ కు ఓటేయండి లంకె బిందెలు కావాలంటే బిజెపికి ఓటేయండి**

**రామన్నపేట మండలన్ని అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తా**

**- మండలంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పరిశ్రమలు నెలకొల్పడానికి కృషి చేస్తా**

**- భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భువనగిరి కోటపై ఎగిరేది బిజెపి జెండానే అని భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు.రామన్నపేట మండలంలో ఇంద్రపాలనగరం, భోగరం, సిరిపురం, రామన్నపేట పట్టణ కేంద్రంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖాళీ బిందెలు కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని, లంకె బిందెలు కావాలంటే బిజెపికి ఓటెయ్యాలని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ మెజారిటీతో గెలుపొంది మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని, బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. గడిచిన 10 సంవత్సరాల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు దూరంగా మచ్చలేని ప్రభుత్వంగా పేరు తెచ్చుకుందన్నారు. దేశం మొత్తం మోడీ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటునారని అన్నారు. సామాజిక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో గత నాలుగు ఐదు దశాబ్దాలుగా జరిగినటువంటి పనులను కేవలం 10 సంవత్సరాల్లో చేసి చూపిన ఘనత నరేంద్ర మోడీది అని అన్నారు. దేశంలో డిజిటల్ పేమెంట్స్ తీసుకొచ్చిన ఘనత మోడీకే దక్కింది అని అన్నారు. ఆర్థిక అభివృద్ధిలో భారతదేశాన్ని 11వ స్థానం నుంచి ఐదవ స్థానానికి పెంచారని అన్నారు.5000 కిలోమీటర్ల జాతీయ రహదారులనుబిజెపి ప్రభుత్వం వచ్చిన నిర్మాణం నిర్మించామని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంద్రధనస్సు కార్యక్రమం క్రింద ప్రతి టీకాను కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందన్నారు. 80 లక్షల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నామని అన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు దేవుడు అయితే, 60 రూపాయలకు కిలో బియ్యాన్ని ఉచితంగా ఇస్తున్న మోడీ మహాదేవుడవు అని అన్నారు. రాష్ట్రంలో నిర్మించిన పల్లె ప్రకృతి వనాలకు, రైతు వేదికలకు. కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం పై వ్యతిరేకతో కాంగ్రెస్ కు ఓటేశారని అని , అమలు చేయలేని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. రామన్నపేట మండలం అభివృద్ధి పథంలోకి రావాలంటే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోయే భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తనకు ఓటు వేయాలని కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలిస్తే ప్రధాని మోడీని ఒప్పించి మండలంకు పరిశ్రమలను తీసుకువస్తానని,విద్యా విషయంలో ఉన్నత విద్య కేంద్రాలను నెలకొల్పుతానని అన్నారు. పార్లమెంట్ సభ్యునిగా భువనగిరి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని మరోసారి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం మొత్తం శెట్టి రవీందర్ కర్నాటి ధనంజయ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి శివకృష్ణ మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య బీజేపీ నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి కొమ్ము యాదయ్య సిందం లింగయ్య కూనూరు సుధాకర్ సుర్వి హరిబాబు యాదాసు లక్ష్మణ్ తాటిపాముల లింగస్వామి గుంటూరు కృష్ణమాచారి గట్టు బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ లోకి మహిళల చేరికలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన చందానగర్ డివిజన్ నాయకురాలు శోభాదూబే తిరిగి బిజెపిలో చేరడం జరిగింది. బిజెపి రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానికంగా నివసించే ఆర్. లలిత కూడా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కరరెడ్డి మాటాడుతూ%ొా% మహిళలకు బిజెపిలో ఉన్న గౌరవం మరెక్కడా లేదని అంటూ బిజెపి ప్రభుత్వం మహిళలకు అత్యున్నత చట్ట సభలో 33% రిజర్వేషన్లు కల్పించిందని బిజెపిని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరి త్రినాథ్, వి. అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు క్రోధి నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**




ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...క్రోధి నామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఉగాది పండుగ నాడు పులుపు, తీపి, చేదు, వగరు, కారం, ఉప్పు షడ్రుచుల సమ్మేళనమే ఉగాది అని, జీవితంలో వచ్చే కష్ట సుఖాలను షడ్రుచులు పచ్చడి తీసుకొని అందరూ మధురానుభూతిని అనుభవించాలని ఆత్మీయ అనుబంధం గుర్తు చేసే పండుగ ఉగాది అన్నారు.రాబోతున్న కొత్త సంవత్సరంలో మధురమైన క్షణాలను అందించాలని మనసారా కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు...

## శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవిల కళ్యాణ మహోత్సవానికి బేరి రామచందర్ యాదవ్ కి ఆహ్వానం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

నల్గొండ జిల్లా మునుగోడు మండలం కోరటికల్ గ్రామంలో ఏప్రిల్ 29వ తేదీ సోమవారం రోజున కురుమ గొల్ల సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి ల కళ్యాణ మహోత్సవం ఉదయం 9గంటల35 నిమిషాలకు నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ని ఆహ్వానించిన ఆలయ కమిటీ అధ్యక్షులు నరసింహులు మరియు ఆలయ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఈ కళ్యాణ మహోత్సవములో ప్రజలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువజన నాయకులు, యువకులు, చిన్నారులు, పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి, దర్శించుకుని, ఆ స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని అన్నారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో సంతోష్ కుర్మా, మందుల మహేష్, కుర్మా, మందులసైదులు కుర్మా, మందుల నరసింహా కుర్మా , మందుల బీరప్ప కురుమ, మందుల స్వామి కుర్మ, మాలిక్ లింగం కుర్మా, శంకర్, పాలాచి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గోమాతలకు గ్రాసం పంపిణీ

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి కి చెందిన గ్రాసం దాతలు 5 ట్రాక్టర్ల గ్రాసం (వరిగడ్డి) పంపిణీ చేయడం జరిగింది. (1)మన్నెం వెంకటరెడ్డి, కుక్కునూరు నాగయ్య,(2)మండాది వెంకయ్య, పెండెం వెంకటేశ్వర్లు, (3)కుక్కునూరి గురవయ్య, గంగమ్మ అందరూ కలిసి 3 ట్రాక్టర్ల గడ్డిని మరియు గరిడేపల్లి మండలం కోదండరామపురం గ్రామానికి చెందిన తాటికొండ సోమిరెడ్డి పద్మ దంపతులు రెండు ట్రాక్టర్ల గడ్డిని సొంత ఖర్చులతో సోమవారం నాడు శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో ఉన్నటువంటి గోమాతలకు అందజేశారు. ఈ గ్రసాన్ని తరలించడానికి మరో ముగ్గురు ట్రాక్టర్ దాతలు ముందుకు వచ్చి తమ సొంత డీజిల్ ఖర్చులతో గరిడేపల్లి నుండి మట్టపల్లి వరకు గ్రాసాన్ని తరలించడం లో సహాయం చేసినారు. ట్రాక్టర్ దాతలు (1)మేకపోతుల మట్టయ్య, లక్ష్మమ్మ (2) మండాది మురళి దంపతులు,(3)కుక్కునూరు నవీన్ దంపతులు వారి సహాయ సహకారాలందించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు కొంపల్లి కృష్ణశాస్త్రి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మందిర చైర్మన్ మండాది వెంకయ్య, పుట్టబక్కయ్య, కొలిపాక కృష్ణ, బొబ్బ రామ్ రెడ్డి, త్రిపురం లక్ష్మారెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, కుక్కునూరు నాగయ్య, మేకపోతుల వీరస్వామి, పగిలిన నాగరాజు, కుక్కునూరి గురవయ్య, నవీన్, రావుల ముత్యాలు భక్తులు పాల్గొన్నారు.





# మతాలు వేరైనా మానవులంతా ఒక్కటే



**అక్షిత ప్రతినిధి, నాగార్జునసాగర్ :**

నంది కొండ మునిసిపాలిటీ పరిధి లోని స్థానిక హిల్ కాలనీలో"యూనిటీ ఆఫ్ ఉమ్మహ్" ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ సోదరులు స్థానిక కలలా నెహ్రూ ఆసుపత్రి లో రంజాన్ నెల ఉపవాసములు సందర్భంగా మతాలు వేరైనా మానవులంతా ఒక్కటేనని కుల మతాలకు అతీతంగా అందరిలో సేవా దృత్పడం కలగాలని సోమవారం రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు ఈ కార్య క్రమంలో డా.చక్రవర్తి స్థానిక మస్జిద్ కమిటీ సభ్యులు..ముస్లిం మత పెద్దలు హాఫీజ్ అబ్దుల్ వాహెద్,సుభాని,షబ్బీర్, ముజ్జు భాయ్, నసీర్ భాయ్,ఖాజా భాయ్,షరీఫ్ భాయ్,జమీర్ భాయ్,ఆదిల్ భాయ్,సయ్యద్ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో కవి సమ్మేళనం...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్ లో గల విశాఖ శ్రీ శారదాపీఠ పాలిత శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణంలో ఆర్కిటెక్ట్ యెండూరి సురేష్ బాబు సౌజన్యంతో, పాలకమండలి వారి సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సుదర్శన సత్యసాయి గారు జ్యోతి ప్రదీపన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య వంగర త్రివేణి హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం, గౌరవ అతిథులుగా ఆచార్య బాశెట్టి లత, చిత్రకవితా సామ్రాట్ చింతా రామకృష్ణారావు , అవధాని ములుగు అంజయ్య, కటకం వెంకటరామ శర్మగారలు విచ్చేశారు హాస్య బ్రహ్మ శంకరనారాయణగారు కవి సమ్మేళన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మరియు అతిథులు ఈ కవి సమ్మేళనములో పాల్గొన్న కవిపుంగవులు 60 మందిని సాంప్రదాయ బద్దంగా శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్చముతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అథితి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆచార్య వంగర త్రివేణి మాట్లాడుతూ... ఉగాది పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న కవిసమ్మేళనానికి ఆహ్వానించడం తనకెంతో సంతోషాన్ని కలుగజేస్తుందని అన్నారు. ఈ ఆమని రాక పుడమికి పులకరింతలాంటిదని అన్నారు. మన సంస్కృతాంధ్ర కావ్యాలెన్నింటిలోనో వసంత ఋతు వర్ణనలు ఉన్నాయన్నారు. రాజులు ఈ వసంత కాలంలో ఆయా శోభాయమానమైన ఉద్యానవనాలలో విహరించి మనోల్లాసాన్ని పొందేవారని అన్నారు. ఆ పరంపర నేటి వరకు సాగుతూనే ఉందన్నారు. కవులు, కళాకారులు ఈ వసంత ఆగమనమంతోనే ఆనంద పరవశం పొందుతారని అన్నారు. ఈనాటి కవుల గానం అద్భుతంగా ఉందన్నారు. అందరు గొప్పకవులు అని, అనుభవం గడించినవారని పేర్కొన్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ స్వచ్ఛమైన, నిర్మలమైన మనస్సుతో ఆలాపించిన కవితలు రస భావానుభూతిని కలిగించాయని అన్నారు. తెలుగువారి ఆచార సంప్రదాయాలతో పాటుగా సామాజిక, సాంస్కృతిక అంశాలను కవులు తమ తమ కవితల్లో వర్ణించారని అన్నారు. ఇక పండుగ విశేషాలను తెలుపూ ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం ప్రాశస్త్యాన్ని వివరించారు. భారతీయ సంప్రదాయం ప్రకారం ఉగాది అంటే యుగానికి ఆది అని, నక్షత్రానికి ఆది అని అన్నారు. ఉగాదిని మనం చైత్ర శుక్లపాడ్యమి రోజున జరుపుంకుంటామని ఆన్నారు. ఋతువులన్నింటిలో చైత్రం శ్రేష్టమైందని అన్నారు. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావతార ధారి అయిన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన రోజునే ఉగాదిగా ఆచరణలోకి వచ్చినట్టు మన పురాణాలు తెలుపుతున్నాయని అన్నారు. ఈ రోజుననే బ్రహ్మ దేవుడు సృష్టిని ప్రారంభించినట్టుగా పెద్దలు చెబుతుంటారని అన్నారు. శాలివాహన చక్రవర్తి పట్టాభిషిక్తుడై శాలివాహన శకంతో యుగకర్తగా భాసిల్లడం వల్ల ఆయనకు స్మృతిగా ఉగాది జరుపుకుటున్నారని అన్నారు. ఉగాది పండుగలో అందరికి ఇష్టమైంది ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనం అని అన్నారు. కటువు, కషాయం, తీపి, ఒగరు, లవణం, పులుపు మేళవింపు అని అన్నారు. దీనిని సేవించడం ద్వారా మానవులు తమ జీవితాల్లోని సుఖం, దు:ఖం, కష్టం, సంతోషం, బాధ, ఆనందం అవలీలగా భరిస్తారని అన్నారు. ఈ పచ్చడిలో శాస్త్రీయ – ఆధ్యాత్మిక అనుబంధం పరిమలిస్తుందని అన్నారు. పంచాంగ శ్రవణం ఈ పండుగలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అన్నారు. భవిష్యత్ దేశ కాల పరిస్థితులతో పాటు తిథి, వార, నక్షత్ర, రాశి, ఫల, యోగ విశేషాంశాలు తెలుస్తాయని అన్నారు. రాజ్య పూజ్యం, వ్యయ వివరాల పట్ల తెలుగువారు చాలా ఆసక్తిని కనబరుస్తారని అన్నారు. ఈ సంబర్భంగా ఆచార్య వంగర త్రివేణి తాను రాసిన "ఉగాది పచ్చడి" అనే శీర్షిక మీద చక్కని కవితను ఆలాపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక కమిటీ సభ్యులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నండూరి వెంకటేశ్వర రాజు, శ్రీమతి విజయలక్ష్మి, జనార్ధన్, నల్లగొర్ల శ్రీనివాసరావు, జీ వి . రావు, జిల్ మల్లేష్, శ్రీమతి ఉమా చంద్రశేఖర్, శివరామకృష్ణ, బారన్న, ఎం.ఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పేదలకు అన్నదానం

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ని వ్యవసాయ మార్కెట్ లో,కొనుగోలుదారులు వచ్చే రైతులకు అన్నదాన కార్యక్రమం వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. చీదెళ్ళ కృష్ణమూర్తి ,వెంకట సుబ్బరత్నమ్మ కుమారుడు వాసవి క్లబ్ ఉపాధ్యక్షుడు వెంకట సాంబశివరావు ధర్మపత్ని ఉమామహేశ్వరి సహకారంతో సంతలోని రైతులకు, పాదచారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు, సెక్రెటరీ చిత్తలూరి భాస్కరరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, రీజియన్ చైర్మన్ చల్లా లక్ష్మీ నరసయ్య, జోనల్ చైర్మన్ ఇమ్మడి సతీష్, ఐపిసి గరినే శ్రీనివాసరావు( బుజ్జి) ఆర్ ఇ సి బండారు శ్రీనివాసరావు దాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టండి

## - సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజా సమస్యలపై చట్టసభలలో గల మెత్తే వ్యక్తి కి ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టాలని సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. సోమవారం రోజున బచ్చన్నపేట మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బచ్చన్నపేట మండల ఇన్చార్జి సుంచు విజేందర్ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రతను దెబ్బ తీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్నా బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి గెలిస్తే ఈ నియోజకవర్గము అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటే దేశము ఐక్యంగా ముందుకు పోతుందని ప్రజల మధ్యన ఐక్యత పెరుగుతుందని ఈ ఐక్యతను దెబ్బతీయడానికి మోడీ బిజెపి ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పోరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగం కాపాడాలంటే దేశంలో బిజెపిని ఓడించాలని తెలియజేశారు. బిజెపి అధికారం చేపట్టిన ఈ పది సంవత్సరాల కాలంలో దళితులు గిరిజనులు మహిళలు అనేక దాడులకు గురవుతున్నారని వారి పైన హత్యలు అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అవినీతిని చట్టబద్ధత చేసిందని అవినీతి చేసిన వారు బిజెపిలో చేరితే నీతిమంతులు అవుతున్నారని ఇది ఎట్లా కరెక్ట్ అని వారు ప్రశ్నించారు. మరో పక్క ప్రశ్నించే వారిని ఎదిరించే వారిని హక్కులను అడిగే వారిని నిర్బంధాలు మోస్తూ వారి మీద తప్పుడు కేసులు పెడుతూ భయభ్రాంతుల గురి చేస్తూ జైల్లో పెడుతున్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పై సమగ్ర అవగాహనతో ఉన్నామని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే పార్లమెంటులో ప్రశ్నించాలంటే ప్రజల పక్షాన నిలబడాలంటే సిపిఎంను పార్లమెంటుకు పంపాలని వాడుకోరారు. ఈ సందర్భంగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని జనగామ ప్రాంతంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా పంట పొలాలకు సాగునీరు అందించడంలో గత పాలకులు పూర్తిగా విఫలం చెందారని జనగాం నియోజకవర్గం లోని నిరుపేదలు గుడిసెలు వేసుకొని సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని కావున గుడిసె వాసులందరికీ ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రామగల అశోక్, మండల నాయకులు అన్నబోయిన రాజు, పాల్గొన్నారు.

# మందుల వీరభద్రం కు డాక్టరేట్ ప్రధానం

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం వెంకట్రాపురం గ్రామం కు చేందిన మందుల వీరభద్రం నిరుపేద కుటుంబం నుండి వచ్చి గత 15 సంవత్సరాల నుండి సోషల్ సర్వీస్ చేస్తున్నందుకు ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు డాక్టర్ అవార్డు గ్రహీతగా గుర్తించి ఉగాది పురస్కారంగా ఈనెల 6 న డాక్టర్ రేట్ పట్టాను హైదరాబాదులో అందుకున్నారు. ఈ అవార్డు నా సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆంగ్లంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎగ్జామ్ కిట్లు



**చేర్యాల(బెజ్జంకి)ఏప్రిల్ 8 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం దాచారం గ్రామంలోని జెడ్ పిహెచ్ఎస్ పాఠశాల లో సోమవారం సంఘ సేవకులు,ఆంగ్ల ఉపాధ్యాయులు అందె విజయ్ కుమార్ సహకారంతో ఆంగ్లం లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్, మరియు ఎగ్జామ్స్ కిట్లను పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం మల్లారెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సిద్దిరాములు, తిరుపతి, సమతా, శారద పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వేగవంతంగా చర్యలు: జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య.



**వరంగల్, అక్షిత బ్యూరో:**

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించుటకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డి ఈ ఓ వాసంతి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవిలతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి సంబంధించి అమ్మా ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేసి త్వరితంగా పనులు చేపట్టాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వేసవి సెలవులు ముగిసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన పూర్తి కావాలని అన్నారు. కమిటీల ఆధ్వర్యంలో 25వేల రూపాయల లోపు చిన్న చిన్న పనులను మరమ్మతులు టాయిలెట్లు విద్యుత్ సరఫరాల ఇబ్బందులు తదితర మే 10 లోగా పూర్తి చేయాలన్నారు. ప్రతి పని ప్రారంభించే, పూర్తయ్యే సమయాన్ని ఖచ్చితంగా పేర్కొనాలన్నారు. రాగల 15 రోజుల్లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో విద్యుత్, నీరు, టాయిలెట్ మొదలగు పనులన్నీ పూర్తి కావాలన్నారు. ఈ సమీక్షలో లీడ్ బ్యాంక్ ఆఫీసర్ హవేలీ రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిఇలు, ఏఈలు, మండల ఎడ్యుకేషన్ అధికారులు, ఏపీఎంలు, ఎమ్మెన్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జా చేసేవాన్ని కాంగ్రెస్ పార్టీలో ఎలా చేర్చుకుంటారు కట్ట ఆంజనేయులు గౌడ్

**అక్షితన్యూస్ ఘట్కేసర్ సోమవారం8**

బిఆర్ఎస్ పార్టీ చౌదరిగుడా మాజీ సర్పంచ్ బైరు రాములు రమాదేవిని కాంగ్రెస్ పార్టీలో ఎలా చేర్చుకుంటారంటూ సోమవారం పత్రిక సమావేశంలో చౌదరిగుడా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ట ఆంజనేయులు గౌడ్ అన్నారు 20 సంవత్సరాలుగా బైరు రాములు చేసిన అవినీతి సర్పంచ్ హొదాలో ఉండి కాంగ్రెస్ నాయకుల మీద దౌర్జన్యాలు భూ కబ్జాలు. అత్యాచారాలకు పాల్పడిన వ్యక్తిని కాంగ్రెస్ పార్టీలోకి ఎలా తీసుకుంటారని ఆయన అన్నారు ముందుగా గ్రామంలో ఉన్న నాయకులను సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలని ఇకనైనా చేరికల కమిటీ మరియు తోటకూర వజ్రేష్ యాదవ్ మరొక్కసారి ఇలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో భోజి రెడ్డి, బండ్లగూడ నాగేష్, నర్సింగరావు, వినోద్, శ్రీనివాస్, నక్క నరసింహ, దామోదర్ రెడ్డి, ఈశ్వర్, సిద్ధగోని నరసింహ గౌడ్, సందీప్ రెడ్డి, మంచాల ధనరాజ్, క్రాంతి మరియు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# తెలుగు ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ ను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



ఉగాది ఆగమనంతో కాలం శిశిర రుతువును వీడి, వసంత రుతువులోకి ప్రవేశించినట్లుగానే, తెలంగాణ రాష్ట్రం నియంతృత్వ పాలన నుంచి సంక్షేమ పాలనలోకి అడుగిడిందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి అడుగు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేస్తూ, సంక్షేమరాజ్యాన్ని స్థాపించే దిశగా సాగుతుందని అన్నారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తూ ప్రజలంతా ఉగాది పండుగకు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సకల సంపదలతో వర్ధిల్లాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

# మతోన్మాద,అవకాశ వాద పార్టీలను ఓడించండి

## -భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి.జహంగీర్




**చేర్యాల,ఏప్రిల్ 8 అక్షిత ప్రతినిధి:**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద,అవకాశ వాద పార్టీలను ఓడించి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న భువనగిరి స్థానంలో సిపిఎం ను గెలిపించాలని సిపిఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి.జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం సీపీఎం చేర్యాల టౌన్,చేర్యాల రూరల్, కొమురవెల్లి, మద్దూరు,దూల్మిట్ట మండలాల కార్యకర్తల సమావేశం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన చేర్యాల లో జరిగింది.ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో సిపిఎం అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన నిరుద్యోగం,పేదరికం,ఆకలి పెరిగి పోయాయని,అంతేకాకుండా మతోన్మాద విధానాలు అనుసరిస్తూ ప్రజలను విడదీస్తూ దేశ లౌకిక తత్వాన్ని , ప్రజాస్వామ్యాన్ని ద్వంసం చేస్తున్న మతోన్మాద రాజకీయాలను ఓడించాలని పిలుపునిచ్చారు.దేశం వెనుకబడటానికి కారణమైన కాంగ్రెస్ అవకాశ వాద రాజకీయాలు చేస్తూ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందని తెలిపారు.బీఆర్ఎస్ గత పది సంవత్సరాలుగా నియంతృత్వం గా వ్యవహరించిందని ఫలితంగా ప్రజలు విస్మరించారని అన్నారు.ఈ ఎన్నికల్లో మతోన్మాద,అవకాశ వాద రాజకీయాలు చేస్తున్న పార్టీలను తిరస్కరించాలని,పదవుల కోసం పార్టీలను మారి అనైతికంగా వ్యవహరిస్తున్న వ్యక్తులను చిత్తుగా ఓడించాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎమ్. అడివయ్యా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, కాముని గోపాలస్వామి,శెట్టిపల్లి సత్తిరెడ్డి, సందబోయిన ఎల్లయ్య, గోడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, నక్క యాదిరెడ్డి, ఆలేటి యాదగిరి, బండకింది అరుణ్ కుమార్,చోప్పరి రవికుమార్, రాళ్ల బండి నాగరాజు,కృష్ణారెడ్డి,దాసరి ప్రశాంత్, తాడూరి రవీందర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

56వ డివిజన్ పరిధిలోని పోలీస్ కాలనీకి చెందిన బక్కి యాదగిరి,శోభ ల మనవడు వీవెన్ మొదటి సం.. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ సిరింగి సునీల్, డివిజన్ అధ్యక్షుడు బీరం రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందుకూరి పూర్ణచందర్, రజినికాంత్, మర్రి ప్రభాకర్, రావుల రమేష్ గౌడ్, తో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఎజెండా నే బి యల్ ఎఫ్ ఎజెండా బీ,ఎల్,ఎఫ్ వరంగల్ అభ్యర్థి మాస్ సావిత్రి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యాలయం ఓంకార్ భవన్ బియన్ హాల్ లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ 2 వ అభ్యర్థుల జాబితాను బి యల్ యఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్, యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రకటించారు.వరంగల్ యస్ సి పార్లమెంటు నియోజకవర్గం నుంచి లియంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ మాస్ సావిత్రి పేరును ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అధికారంలోకి రావడమే బి యల్ యఫ్ ఎజెండా అని మిగితా పార్టీలు అదీ కాలంలోకి వస్తే కార్పోరేట్ సంపన్న వర్గాల హస్తుల రక్షణకు ఉపయోగించి అధికారంలో కొనసాగుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలోబహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్, దొంతు రాజేష్, వల్లెపు ఉపేందర్ రెడ్డి, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, నర్రా ప్రతాప్, కుసుంబ బాబురావు, గడ్డం నాగార్జున, మారోజు సునిల్ పాల్గొన్నారు.

# భక్త రామదాసు సర్వీస్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడిగా పొన్నగాని శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా తెల్లగొర్ల లింగస్వామి**

**-కోశాధికారిగా దండా రవీందర్ బాబు**

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సర్వసభ్య సమావేశం నేలకొండపల్లిలో ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ సంధర్భంగా సోసైటీ అధ్యక్షునిగా నేలకొండపల్లికి చేందిన పొన్నగాని శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా తెల్లగొర్ల లింగస్వామి(చెరువు మాధారం) కోశాధికారిగా దండా రవీంద్రబాబు ను ఏన్నుకున్నారు.భక్త రామదాసు సర్వీస్ సొసైటీ కార్యవర్గ సభ్యులుగా 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పొన్నగాని శ్రీనివాసరావు కార్యదర్శి తెల్లగోర్ల లింగస్వామి



విలేకరులతో మాట్లాడుతూ సర్వీస్ సొసైటీ నూతన బాధ్యతలు అప్పగించినందుకు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సర్వీస్ సొసైటీ ని మరింత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.అనంతరం అధ్యక్షుడు కార్యదర్శి పాలకవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్ ఉపాధ్యక్షులు గెళ్ళ వెంకటరమణ గుప్తా గుంజికుంట్ల వెంకన్న కొత్తా రమేష్ సహాయ కార్యదర్శులు కెవి చారి వాసం లక్ష్మయ్య దేవరశెట్టి లక్ష్మణరావు ఉపకోశాధికారి పచ్చ తిరుపతయ్య తో పాటు 15 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. మరి కొందరిని ఈసీ మెంబర్లుగా నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీసు సొసైటీ కి గత కొన్నేళ్లుగా పనిచేసిన అధ్యక్షులు కార్యదర్శులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఉపాధి హామీ పనుల పరిశీలన...!

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్...!!**

**జనగామ/ బచ్చన్నపేట/ తమ్మడపల్లి, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల నర్సరీలను... అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ పరిశీలించారు. వేసవి కాలం దృష్ట్యా మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలని, వాటి సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. చుట్టూ ఫెన్సింగ్ పకడ్బందీగా ఉండాలని అన్నారు. అలాగే ఉపాధి హామీ పనులను పర్యవేక్షించారు. కూలీలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అదే విధంగా తాగునీరు అందించే వనరులను ఆయన పరిశీలించి, సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవి నేపథ్యంలో ప్రజలకు తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, ఇప్పటికే రూపొందించిన తాగునీరు యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా గుర్తించిన పనులను తనిఖీ చేసి, పక్కా ప్రణాళికతో మరమ్మతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, సిబ్బందికి తగు సూచనలు చేశారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీఏఓ వినోద్ కుమార్ స్థానిక తహసిల్దార్ విశాలాక్షి, , ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కొమ్మూరిని కలిసిన చేర్యాల ప్రాంత న్యాయవాదులు

**చేర్యాల,ఏప్రిల్ 8 అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని సోమవారం చేర్యాల ప్రాంత న్యాయవాదుల అడ్ హక్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి చేర్యాల కోర్టు పరంరాంభోత్సవానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ చేర్యాల కోర్టు ప్రారంభోత్సవానికి కావలసిన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలియజేశారు. ప్రతాప్ రెడ్డి ని కలిసిన వారిలో చేర్యాల ప్రాంత న్యాయవాదుల అడ్ హక్ కమిటీ కన్వీనర్ ఆరేళ్ల వీరమల్లయ్య, కో-కన్వీనర్లు గాజుల రవీందర్,మెరుగు రమేష్ మరియు న్యాయవాదులు గూడెపు శ్రీధర్, నీరటి వెంకటేష్, నల్లగొండ సంతోష్, మోకురాజు రెడ్డి, దర్శనం ప్రశాంత్, గుస్క వెంకటేష్, పొన్నం సురేష్ తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**అక్షిత న్యూస్ మద్దులపల్లి :**

మండలం లో ఇందుగుల గ్రామానికి చెందిన ఫెర్టిలైజర్ డీలర్ తోట శ్రీను వారం రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో అకాల మరణం చెందాడు. అతని కుటుంబాన్ని సోమవారం మాద్దులపల్లి మండల ఫెర్టిలైజర్స్ షాప్స్ యూనియన్ సభ్యులు పరామర్శించి రూ.40వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సైదా నాయక్, యూనియన్ అధ్యక్షుడు మీలా రాంబాబు, కార్యదర్శి కట్టా సిద్దార్థ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు నాతాల రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, నాగేశ్వర రావు, సైది రెడ్డి,గురవయ్య, దయాకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పొల్ల అమావాస్య పురస్కరించుకుని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

పొల్ల అమావాస్య సందర్భంగా పట్టణంలోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కాలేరు లక్ష్మణ్, పూజారి కప్పగంతుల నాగరాజు శర్మలు మాట్లాడుతూ పొల్ల అమావాస్యని పురస్కరించాలని శ్రీ స్వామివారికి అన్ని రకాల పండ్లతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావిచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




# ధాన్యం ప్రక్రియ వేగవంతం చేయాలి

## ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు పంపండి.

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**



రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం సూర్యాపేట మండలం ఇమాంపేట లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు 354.896 మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా ఉందని ఇప్పటివరకు 241.000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని తెలిపారు. రైతులు తాలు, ధాన్యం తేమశాతం 17 మించకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తేవాలని, అక్కడే ఉన్న రైతులతో మాట్లాడి ధాన్యం తేమశాతం మిషన్ ద్వారా పరిశీలించారు. కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదిశగా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 281 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం శుద్ధి యంత్రాలు, తేమశాతం మిషన్లు,టార్పాలిన్లు, గొనె సంచులు అందుబాటులో ఉంచాలని అలాగే టెంట్లు, నీటి వసతి కల్పించాలని అలాగే వేసవి దృష్ట్యా ఓ ర్ స్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎక్కడ కూడా రైతులు దళారుల చేతిలో మోస పోకుండా వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. తదుపరి పెన్ పహాడ్ లోని శ్రీ వెంకట సాయి రైస్ మిల్లును తనిఖీ చేసి ధాన్యం నిలువలు పరిశీలించి సి.ఎం.ఆర్ ధాన్యం ఎఫ్.సి.ఐ కి చెల్లించాలని అలాగే ప్రస్తుతం బాయిల్డ్ రైస్ ఎఫ్.సి.ఐ కి కేటాయించిన ప్రకారం వెంటనే అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఓ మోహన్ బాబు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# త్రాగునీటిని పొదుపుగా వాడాలి.

## మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఫ్లో మీటర్ పరిశీలన.

## వార్డుల్లో సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టండి.

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



వేసవి దృష్ట్యా పట్టణ ప్రజలకు శుద్ధి త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సూర్యాపేట పట్టణానికి 24 ఎం.ఎల్.టి త్రాగు నీరు అందిస్తున్నామని అలాగే మున్సిపాలిటీలో విలీనమైన జి.పి.లతో పాటు అన్ని వార్డులలో ఎక్కడకూడా నీటి ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. శాంతినగర్ లోని మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అలాగే ఫ్లో మీటర్ ను పరిశీలించారు. పట్టణానికి ఇమాం పేట, చంద్రుపట్ల నుండి వస్తున్న నీటి లభ్యత తదితర విషయాలను మున్సిపల్ సిబ్బందితో చర్చించారు. వేసవి దృష్ట్యా ఈ మూడు నెలలు నీటిని పొదుపుగా వాడుకొనేల అవగాహన కల్పించాలని అలాగే అన్ని నీటి ట్యాంక్ క్లోరినేషన్ చేయాలని అలాగే నీటిని టేస్ట్ చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఈ. ఈ కృష్ణ ప్రసాద్, ఎం.బి. ఈ. ఈ అరుణాకర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ నేత చోటే బాబా ఇంట్లో ఇఫ్తార్ విందులో మంత్రి తుమ్మల





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలో సినీయర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు చోటే బాబా ఇంట్లో ఇఫ్తార్ విందుకి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరైనారు.రంజాన్ నెల ఉపవాసల పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ నాయకులు రాయల నాగేశ్వరావు సాదు రమేష్ రెడ్డి మిక్కిలినేని నరేందర్ తుపాకుల ఎలగొండ స్వామి నాగండ్ల దీపక్ చౌదరి కమతం రామకృష్ణ,ఎండి హుస్సేన్ ఎండి అశ్రిఫ్ కార్పొరేటర్ కమర్తపు మురళి బాణాల లక్ష్మణ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.